Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 258 Issue No : 258 | గురువారం Thursday | ఫిబ్రవరి 12, 2026 12 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## భారతదేశాన్ని అమ్మేసిన ప్రధాని

**రాహుల్‌గాంధీ**

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ భారతదేశాన్ని అమ్మేశారని, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కింద కీలకమైన జాతీయ ప్రయోజనాలను ప్రధాని మోడీ వదులుకున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. భారతదేశం ప్రమాదకరమైన దశలోకి ప్రవేశిస్తోందని, దేశ వ్యూహాత్మక మరియు ఆర్థిక సార్వభౌమత్వాన్ని రక్షించడలో మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఆర్థిక సర్వేపై మాట్లాడుతూ..ప్రపంచ క్రమం అమెరికా ఆధిపత్యంలో ఉన్న ఏకధ్రువ వ్యవస్థ నుండి చైనా, రష్యాలు సవాలు చేసే బహుళ ధ్రువ వ్యవస్థ దిశగా పయనిస్తోందని అన్నారు.


- మిగతా 2లో..

## మరో 15 ఏళ్లు కూటమి

# కొనసాగాలి



- గుజరాత్ తరహాలో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి...ఏపీలోను అదే జరగా
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్నికల నాటి కంటే ప్రజా మద్దతు పెరిగింది
- ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి... ఎమ్మెల్యేలు, మంత్రులు ఓనర్షిప్ తీసుకోవా
- కేంద్ర సాయం లేకపోతే ఇన్ని కార్యక్రమాలు సాధ్యం కాదు
- ఎన్నికల సమయంలో ఏ స్ఫూర్తితో పని చేశామో... అదే స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగా
- సభను పకడ్బందీగా నడుపుదాం... అర్థవంతమైన చర్చలు నిర్వహిద్దాం
- ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గత 20 నెలల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నేతలకు వివరించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు ఏర్పడలేదని, ఇది శుభ పరిణామమని చెప్పిన సీఎం ఇదే ఐక్యత ఇకపైనా కొనసాగాలని, అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు తగ్గట్టుగా మంచి పనులు చేసి ఎమ్మెల్యేలు పేరు తెచ్చుకోవాలన్నారు. మొన్నటి ఎన్నికల కంటే నేడు కూటమి బలం, ప్రజల మద్దతు మరింత పెరిగిందని... ఎన్నికల ముందు ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తితో ముమ్ముందు పని చేయాలన్నారు.

మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉండాలన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఎన్డీఏ శాసనసభా పక్ష ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గుజరాత్‌లో వరుసగా ఐదుసార్లు బీజేపీ గెలిచి అధికారంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఇక్కడా

2 లో..



## డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలకు నిధుల

# నిలిపివేత

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాల ఆరోగ్య భద్రత సహా ఇతర ప్రాజెక్టులకు నిధులను నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. . నిధులను కోల్పోకుండా ఉండేందుకు ఆయా దేశాలు ఏవైనా చర్యలు తీసుకోవాలా లేదా అనే దానితో సహా ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు విడుదల కావాల్సి వుంది.గతవారం న్యూయార్క్ పోస్ట్ మొదటిసారి వార్తను వెల్లడించిన నివేదిక ప్రకారం.. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మరియు యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లకు 5.1బిలియన్ డాలర్లకు పైగా గ్రాంట్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు నిర్వహణ మరియు బడ్జెట్ కార్యాలయ అధికారి మీడియాకి తెలిపారు. నగదు కోతలపై చర్చించడానికి అధికారం లేనందున ఆ అధికారి పేరు వెల్లడించేందుకు నిరాకరించారు. కాలిఫోర్నియా, కొలరాడో, ఇల్లినాయిస్ మరియు మిన్నెసోటాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ అధికారి తెలిపారు.

2 లో



## మంత్రి దుర్గేష్‌కు బెదిరింపు లేఖ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తుళ్లూరు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు మావోయిస్టుల పేరుతో లేఖ వచ్చింది. మంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు మావోయిస్టుల చేతిలో ప్రాణహాని తప్పదని బెదిరిస్తూ సచివాలయంలోని మంత్రి పేషీకి లేఖ అందింది. ఈ బెదిరింపు లేఖ విషయంపై మంత్రి వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు మంగళవారం రాత్రి తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. లేఖ ఎవరు రాశారు

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు, కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపణ
- పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు

# చెప్పించారు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా

2 లో..

## కాంగ్రెస్‌తో పొత్తు ఉన్నా.. పవర్ షేరింగ్

# ఉండదు


**తమిళనాడు సిఎం ఎం.కె స్టాలిన్**



చెన్నై : ఈ ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఇతర పార్టీలతో డిఎంకె పొత్తు పెట్టుకుంటుంది. కానీ ఆ పార్టీలను పాలనలో భాగస్వామ్యం చేసుకోదు. ఎందుకంటే అది తమిళనాడుకు వర్తించక పోవచ్చు అని తమిళనాడు సిఎం ఎం.కె స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

2 లో..

## దోమలు పట్టుకోవడం ఎలా?



- ఇన్సెక్ట్ కలెక్టర్లకు ప్రాక్టికల్ ట్రైనింగ్
- 15 ఏళ్ల తరువాత పున :శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కీటకాల (దోమలు) సేకరణ ఉద్యోగుల్లో (ఇన్సెక్ట్ కలెక్టర్లు) నైపుణ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దోమల సంతతిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మెళు కవలను వివరిస్తున్నారు. మలేరియా వచ్చేందుకు కారణమయ్యే ఎనాఫిలిస్ దోమ, డెంగీ/ చికెన్ గునియా కారణమైన ఎడిస్, పైలేరియా/మెదడు వాపు వచ్చేందుకు కారణమయ్యే క్యూలెక్స్ దోమల లార్వా దశను, పెద్ద దోమలను గుర్తించడంపై శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా వివరిస్తున్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా 2011 సంవత్సరం తరువాత గడిచిన రెండు రోజులుగా ప్రాక్టికల్స్ కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు మంగళగిరిలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మలేరియా కేసులు ఎక్కువగా ఉండే ఎన్టీఆర్ జిల్లా విజయవాడ శివారులోని జక్కంపూడి , ఇతర చోట్ల ఉండే కీటకాల రకాలు, వాటి ఉనికి, కదలికలు, వృద్ధి, గుర్తింపు అంశాలపై ఇన్సెక్ట్ కలెక్టరు బుధవారం తెల్లవారుజామున శిక్షణ పొందారు.

2 లో

## గవర్నర్ ప్రసంగం

# అడ్డుకునే యత్నం

**సబలో నినాదాలు చేస్తూ వైసిపి వాకౌట్**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. లడ్డు కల్తీ ఆరోపణలు, నిరుద్యోగ భృతి అంశం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి విషయాలపై ప్రభు త్వం వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.



సభలో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

2 పేజీలో..




## ముగిసిన బిఎసి

**మార్చి 7 వరకు ఎపి అసెంబ్లీ సమావేశాలు**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన బిఎసి సమావేశం ముగిసింది. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, అవసరమైతే పొడిగించాలని నిర్ణయించారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈనెల 14న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరగనుంది. 18న ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వనున్నారు.

ప్రజాభూమి
గురువారం, ఫిబ్రవరి 12, 2026


# సంపాదకీయం

## స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ఢోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ ప్రక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ అముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.


# దోమలు పట్టుకోవడం ఎలా?

మొదటి పేజీ తరువాయి

**మంత్రి ఆదేశాల మేరకు...**వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగుల విధుల నిర్వహణకు తగ్గట్లు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు ఈ విషయంలో రాజీ ధోరణి అవలంబించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే 2011 తర్వాత ఇన్సెక్ట్ కలెక్టర్లకు శిక్షణకు అధికారులు చర్యలు చేపట్టారు.

**'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా పట్టివేత**

దోమలు పట్టుకోవడం ఎలా? అవి ఏ సంతతికి చెందినవి, వాటివల్ల వచ్చే సమస్యలపై ఉద్యోగులకు శిక్షణలో సీనియర్లు అవగాహన కలిస్తున్నారు. సాధారణంగా పట్టుకుంటే దోమలు ప్రాణాలు విడుస్తాయి. కానీ 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా దోమలు పట్టుకుంటారు. గోడలు, మూలాలు, మరుగుదొడ్లు, ఇతర ప్రదేశాలపై విశ్రాంతి దశ (ముఖ్యంగా రాత్రి సమయాల్లో) ఉన్నప్పుడు టార్చ్ లైట్ సాయంతో 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ను నోట్లో పెట్టుకుని పీల్చుతారు. అప్పుడు దోమలు ట్యూబ్లోనికి వెళ్లి తెరగా ఉన్నచోట ఆగిపోతాయి. వాటిని ప్రత్యేకంగా పరీక్షించి, పట్టుబడిన దోమలు ఏ రకం, వాటివల్ల ఎటువంటి జ్వరాలు వస్తాయన్న దానిపై అవగాహనకు వస్తారు.అలాగే వాటి నిరోధానికి చర్యలు తీసుకుంటారు నీటి గురించి శిక్షణలో సమగ్రంగా వివరిస్తున్నారు.



**సత్వరం చర్యలు తీసుకునేలా..!**

దోమల వల్ల వచ్చే సమస్యలను గుర్తించి, స్థానిక జిల్లా మలేరియా, ఇతర అధికారులకు తెలియచేసి, నిరోధ చర్యలు తీసుకునే విధంగా వీరు వ్యవహరిస్తారు. సమాచారాన్ని అనుసరించి, సదరు అధికారులు యాంటీ లార్వా ఆపరేషన్, ఇండోర్ స్పేస్, ఇండోర్ రెసిడ్యుల్ స్ప్రే, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకుంటారు. ఇన్సక్ట్ కలెక్టరు తమ జోన్ పరిధిలో 'హాటుస్పాట్'గా గుర్తించిన చోట్ల కీటకాల విస్తృతిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, అదనపు సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరి తెలిపారు.

**అవేర్' విధానంతో మరింత ఉపయుక్తం..**

రాబోయే రోజుల్లో గడిచిన రెండు, మూడు సంవత్సరాల్లో ఎక్కువగా కేసులు వచ్చిన సదరు ప్రాంతాల గుర్తించి ముందుగానే 'అవేర్' (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా అలర్ట్ జిల్లా అధికారులకు వస్తుంది. దీనివల్ల ప్రాథమిక దశలోని అవసరమే చర్యలు తీసుకున్నందుకు వీలు ఏర్పడుతుంది

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లలో కొందరు ఇన్సెక్ట్ కలెక్టర్లుగా కూడా కొన్నిచోట్ల వ్యవహరిస్తున్నారు, ఇన్సెక్ట్ కలెక్టర్ల కొరత ఉన్నచోట్ల వీరి సేవలు వినియోగిస్తున్నారు. దోమల వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు బాగా ఉపయోగపడనున్నాయి.

# మరో 15 ఏళ్లు కూటమి కొనసాగాలి

మొదటి పేజీ తరువాయి

విజయాలు సొంతం చేసుకోవాలన్నారు. శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడేలా అందరూ మంచి పేరు తెచ్చుకోవాలని సీఎం సూచించారు. ఈ 20 నెలల్లో చాలా కష్టపడి, ఐక్యంగా పని చేశామని సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ఐదేళ్ల ఏళ్ల విధ్వంసాన్ని అధిగమించి... ప్రగతి వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుందని, ఐక్యంగా ముందుకు వెళతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో... భవిష్యత్‌లో అలాగే పని చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా కూర్చుని వాటిని పరిష్కరించుకోవాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ధర్మాన్నికి ప్రతి ఒక్కరం కట్టుబడి బడి పని చేయాలని సూచించారు.

**అర్థవంతమైన చర్చలు జరగాలి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'జిల్లాల వారీగా ఎమ్మెల్యే, ఎంపీలు, ఎస్పీ, కలెక్టర్లతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తాం. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎమ్మెల్యేల గౌరవాన్ని పెంచుతాం. నియోజకవర్గాల్లో పెండింగ్ పనులు గుర్తిస్తే ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేద్దాం. మనం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. మనం ఇంకా పూర్తిగా కోలుకోలేదు... కానీ వ్యవస్థలను గాడిన పెట్టాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా నియోజకవర్గాల్లో చేసిన పనులను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలను సభ్యులు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులు అంతా సభలో ఉండాల్సిందే. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతా... సభ్యుల ప్రసంగాలు, మంత్రులు సమాధానాలు వింటాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. మా సమస్యలపై మా ఎమ్మెల్యేలు మాట్లాడారు, మంత్రులు సమాధానం చెప్పారు అని ప్రజలు అనుకోవాలి. విప్‌లు సంతృప్తికరంగా పని చేయాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజల ఆమోదయోగ్యంగా సభ జరగాలి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కేంద్ర సాయంతోనే ఇంతటి పురోగతి**

'నాడు ఎన్నికల్లో చెప్పిన అన్ని పథకాలు ఇస్తున్నామంటే కేంద్రం ఎంతో సహకారం అందిస్తోంది. అందుకే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. కేంద్రం అమరావతి, పోలవరానికి డబ్బులు ఇవ్వకపోయి ఉంటే నేడు ఈ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యేవి కాదు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకిత చేస్తున్నామంటే కేంద్రం సాయం అందించడమే కారణం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర సాయంతో నిలబెట్టాం. మన ప్రజల కోసం, మన రాష్ట్రం కోసం, మన విశాఖ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుని సాయం చేసింది. ఇది చిన్న విషయం కాదు. కేంద్ర సాయంతో మొదటిసారిగా ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలను విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించింది. ఇదే స్థాయిలో పని చేస్తే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిలుస్తుంది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నాం... కేంద్రం సహకారం వల్లనే ఇవన్నీ సాధ్యం అవుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు ఓనర్ షిప్ తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నాడు అధికారంలో వైసీపీ అరాచకాలు**

ఎన్డీఏ-ఎల్పీ సమావేశంలో పాల్గొన్న వారిలో 90 శాతం మంది నాటి వైసీపీ ప్రభుత్వ బాధితులేనని సభ్యుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. నేడు నీతులు చెబుతున్న వైసీపీ నేతలు... నాడు అధికారంలో చేసిన అరాచకాలను మరిచిపోయారని విమర్శించారు. వాళ్ల హయాంలో పవన్ కల్యాణ్ విశాఖ వెళితే కనీసం కారు కూడా దిగనివ్వలేదన్నారు. హోటల్ గది నుంచి బయటకు రానివ్వకుండా అడ్డుపడ్డారని సీఎం చెప్పారు. తన అరెస్టు సమయంలో మద్దతుగా పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి వస్తుంటే... ఆయనకు అనేక అడ్డంకులు సృష్టించారని సీఎం అన్నారు. విమానంలో వచ్చే అవకాశం లేకుండా చేశారని, రోడ్డు మార్గాన కూడా రానివ్వలేదన్నారు. ఇలా అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదిరించి కూటమి ఐక్యంగా నిలబడి ఎన్నికల్లో గెలిచిందని సీఎం వివరించారు.

**20 నెలల పాలనలో ఎన్నో విజయాలు**

రాష్ట్రంలో ప్రతీ రంగంలోనూ వృద్ధి నమోదైందని, విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అతి తక్కువ కాలంలో ప్రజలు మెచ్చే పాలన అందించామని... ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ఈ విజయాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ఓనర్షిప్ తీసుకోవాలని అన్నారు.

# భారతదేశాన్నిఅమ్మేసిన ప్రధాని

మొదటి పేజీ తరువాయి

ఇంధనం, ఆర్థికరంగాలను ఈ ఒప్పందం దెబ్బతీస్తోందని అన్నారు. డాలర్ ఆధిపత్యం ఒత్తిడిలో ఉందని, ప్రపంచం అస్థిరత మరియు సంఘర్షణలోకి వెళుతోందని అన్నారు. కృత్రిమ మేథస్సు (ఎఐ) అంతర్జాతీయంగా పోటీకీ కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. భారతదేశ సాఫ్ట్‌వేర్‌రంగాన్ని ఎఐ దెబ్బతీస్తోందని, ఇన్ఫోసిస్ మరియు ఇతర కంపెనీల్లో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లను భర్తీ చేస్తోందని హెచ్చరించారు. భారతదేశ బలం, దాని 140 కోట్ల ప్రజలు ఉత్పత్తి చేసే డేటాలో ఉందని అన్నారు. డేటా మరియు శక్తిపై నియంత్రణ లేని ఎఐపై మాట్లాడటమంటే ఇంధనం లేని దహన యంత్రం గురించి మాట్లాడటమేనని అన్నారు. బడ్జెట్ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను గుర్తించిందని, కానీ ఇంధన భద్రతను కాపాడటం లేదా ఆర్థికవనరులను దెబ్బతీయడాన్ని నిరోధించడంపై నిర్దిష్టమైన ప్రణాళికలు ఏమీ లేవని అన్నారు. టారిఫ్‌లపై సగటు రేట్లు గతంలో 3శాతం నుండి ఇప్పుడు 18శాతానికి పెరిగాయని, అమెరికన్ వస్తువులు తమకు అనుకూలమైన నిబంధనలతో దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతదేశ అమెరికా ఎగుమతులు 46 బిలియన్ డాలర్ల నుండి 146 బిలియన్ డాలర్లకు పెరగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే అమెరికా నుండి తగిన నిబద్ధత ఎందుకు లేదని ప్రశ్నించారు. గతంలో తాను హర్యానా, గురుగావ్‌లోని పరిశ్రమలను సందర్శించానని, టారిఫ్‌ల మార్పులు పరిశ్రమలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయని వాటి యజమానులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, భారతదేశంలోని మొక్కజొన్న, సోయాబీన్, పత్తి సహా పలువురు రైతులను దెబ్బతీయనున్నాయని అన్నారు. గతంలో ప్రధానులు ఎవరూ ఇటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. భారతదేశాన్ని అమ్మేశారని, భారతమాతను మీరు విక్రయించారని మండిపడ్డారు. అయితే సాధారణ పరిస్థితుల్లో ప్రధాని ఈ విధంగా వ్యవహరించేవారు కాదని, ఒత్తిడిలో ఆ విధంగా చేశారని అన్నారు. ఆయన కళ్లలో భయం కనబడుతోందని అన్నారు. అమెరికాలో జరిగిన దర్యాప్తులకు సంబంధించిన ఫైళ్లలో కొంత మంది భారతీయుల పేర్లు ఉన్నాయంటూ ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను ప్రస్తావించారు.





## డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలకు నిధుల నిలిపివేత

ఈ ప్రణాళికపై వైట్‌హౌస్ నుండి తమకు ఎటువంటి సమాచారం అందలేదని నాలుగు రాష్ట్రాల గవర్నర్ల కార్యాలయాలు మంగళవారం తెలిపాయి. తనకు ఇష్టంలేని కొన్ని రాష్ట్రాలను రాజకీయపరంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు ట్రంప్‌యంత్రాంగం పదేపదే యత్నిస్తోందని ఇల్లినాయిస్ గవర్నర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈచర్య తప్పు మరియు చట్టవిరుద్ధమని, తమ ప్రజల హక్కుల కోసం పోరాడతామని ఇల్లినాయిస్ పేర్కొంది.

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు

మొదటి పేజీ తరువాయి

నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# కాంగ్రెస్‌తో పొత్తు ఉన్నా..

## పవర్ షేరింగ్ ఉండదు

బుధవారం ఆయన ఇండియా టుడే కాన్‌క్లేవ్ అనే మీడియా సంస్థతో ఎన్నికల పొత్తుకు సంబంధిచిన విషయాలపై మాట్లాడారు. ఈ ఎన్నికల్లో డిఎంకెనే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది అనే విషయాన్ని గట్టిగా నొక్కి చెప్పారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో గెలిస్తే కాంగ్రెస్‌కి మంత్రి పదవుల్ని కేటాయించాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. ఈ విధమైన ప్రచారానికి స్టాలిన్ చెక్ పెట్టారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నా.. డిఎంకెనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఎలాంటి పవర్ షేరింగ్ ఉండదని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. పాలనలో వాటా అనేది తమిళనాడుకి వర్తించని డిమాండ్. అది మనకంటే వారికే బాగా తెలుసు. ఆ నినాదం మా ఐక్యతను చూడలేనివారు చేసే కుట్ర తప్ప మరొకటి కాదు అని అన్నారు. కాంగ్రెస్ కచ్చితంగా డిఎంకె కూటమిలో ఉంటుంది. కాంగ్రెస్‌తో కనిమొళి చర్చలు కూడా జరుపుతోంది. మా కూటమి స్నేహపూర్వకంగా ఉంది. దీనిపై మీడియా అనవసరమైన అవగాహనల్ని సృష్టిస్తోంది అని అన్నారు. రాహుల్‌గాంధీ నాకు సోదరుడిలాంటివాడు. ఆయన మ కుటుంబ సభ్యుడు. మా సంబంధం రాజకీయాలకు అతీతమైనది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా డిఎంకెనే మరోసారి గెలుస్తుంది. ప్రజలు డిఎంకెని గెలిపిస్తారు. డిఎంకె ప్రభుత్వమే మరోసారి కొనసాగాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మేము వరుసగా విజయాలు సాధిస్తామనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నికల పొత్తుపై ఫిబ్రవరి 22న జరిగే చర్చలు కూడా విజయవంతంగా ముగుస్తాయి అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు రెండంకెల వృద్ధిని సాధించిందని, ఆ రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ వృద్ధిరేటు 1.74 శాతం కంటే ఎక్కవగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినా.. డిఎంకె ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ఎన్‌డిఎ పాలన డబుల్ ఇంజిన్ కాదు. డిఫెక్టివ్ ఇంజన్ అని ఆయన అభివర్ణించారు. బిజెపి ఫాసిజం తమిళనాడులో విజయం సాధించదని స్టాలిన్ గట్టిగా చెప్పారు.



## గవర్నర్ ప్రసంగం అడ్డుకునే యత్నం

వైసీపీ సభ్యుల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. కొందరు సభ్యులు స్పీకర్ చైర్ వైపు పేపర్లు విసిరి నిరసన వ్యక్తం చేశారు. సభలో క్రమశిక్షణ పాటించాలంటూ స్పీకర్ సూచించినప్పటికీ.. వైసీపీ సభ్యులు ఆందోళన కొనసాగించారు. అనంతరం సభను బహిష్కరిస్తూ వాకౌట్ చేశారు. ఈ సంఘటనతో అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా మరింత వేడెక్కాయి. ప్రభుత్వ-ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
గురువారం, ఫిబ్రవరి 12, 2026


# సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలసి రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించి రెవెన్యూ క్లినిక్, అధికారాల వినియోగం ,22 ఏ కేసుల పరిష్కారం, రీ సర్వే, జాయింట్ ఎల్ పి ఎం, పిజిఆర్ఎస్ మీకోసం, ఐవిఆర్ఎస్ ప్రజా స్పందన, ఈ కేవైసీ, పట్టాదారు పాసు పుస్తకాలు,కోర్టు కేసులు, సీనియర్ సిటిజెన్లు, ఎన్నికల అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ వివాదాలకు సంబం ధించి రెవెన్యూ అంటేనే రికార్డులను పరిశీలించి అన్ని విధాల విచారించి నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగా ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుం దన్నారు.రీ సర్వేలో తప్పులు చేస్తే చారిత్రా త్మక తప్పులుగా నిలిచిపోతాయని గుర్తిం చుకొని చాలా జాగ్రత్తగా తప్పులు లేకుండా రీ సర్వే చేయాలన్నారు.రీ సర్వేకు సంబంధించి జరిగే గ్రామ సభలకు తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై స్పీకింగ్ ఉత్తర్వులను ఇవ్వాల్సి ఉందన్నారు. అయినప్పటికీ కొందరు అలా చేయడం లేదన్నారు. ఇకనైనా ఈ విషయం తీవ్రంగా పరిగణించి అలా కాకుండా చూడాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు మండలాల్లో సర్వే సిబ్బంది వీఆర్వోలతో సమావేశం నిర్వహించి వివరాలు సేకరించాలన్నారు. రీ సర్వేలో విస్తీర్ణం 5 శాతానికి మించినప్పుడే ఇరువురి సంబంధిత భూహక్కు దారులతో మాట్లాడి జాగ్రత్తగా భూముల పరిష్కారం చేయాలన్నారు.రెవెన్యూ క్లినిక్ లలో వచ్చే అర్జీలపై పద్ధతి ప్రకారం సరైన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి అర్జీని సరైన అవగాహన చేసుకోకుండా ఆలోచన చేయకుండా పిజిఆర్ఎస్ మీకోసం లో పోస్ట్ చేస్తున్నారని, అది సరైనది కాదని స్పష్టం చేశారు.దీనివలన ప్రజలతోపాటు రెవెన్యూ సిబ్బందికి ఇబ్బంది ఉంటుందన్నారు. అర్జీ పరిష్కారం కాకపోవడమే కాకుండా సమయం కూడా వృధా అవుతుందన్నారు. సరైన అవగాహన చేయకుండా సమస్య పరిష్కారం కానందున మరల అర్జీలు పెట్టడం మొదలవుతుందన్నారు. రెవెన్యూ క్లినిక్ ల ఏర్పాటు ప్రధాన లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదన్నారు.రెవెన్యూ క్లినిక్ లో వచ్చే అర్జీలను సేవా పోర్టల్ లో నమోదు చేసి తగిన విధంగా పరిష్కరించాలన్నారు.జిల్లాలో రెవిన్యూ క్లినిక్ లకు సంబంధించి విశ్లేషించగా 73 అర్జీలు రాగా అందులో 47 అర్జీలను సేవ పోర్టల్ లో పెట్టలేదన్నారు. దీనివలన అవన్నీ మరల వచ్చే అవకాశం కల్పిస్తున్నారన్నారు.సేవలకు సంబంధించి, ఓ ఆర్ సి ఎం ఎస్ కు సంబంధించి అర్జీలకు కాకుండా మిగిలినవి పిజిఆర్ఎస్ మీకోసం లో పోస్ట్ చేయాలన్నారు 22 ఏ నిషేధిత జాబితా నుండి తొలగించే అంశాన్ని అర్జీలను సేవల పోర్టల్ లో పెట్టాలి గాని, పీజిఆర్ఎస్ మీకోసం లో పెట్టకూడదన్నారు.రీ సర్వే చేసినప్పుడు భూముల విస్తీర్ణంలో ఎకరాకు 5 శాతం మించి ఉంటేనే ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం తగిన చర్యలు తీసుకొని సరిచేయాలన్నారు.పక్కనున్న రైతులకు అర్హతకు మించి భూమి రికార్డు అయి ఉంటే ఇద్దరి ఒప్పందం తో సరి చేయాలన్నారు.గ్రామ కంఠం ప్రభుత్వ భూమని దాన్ని సబ్ డివిజన్ చేయలేమన్నారు. అయితే భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయానికి ఈ ఆఫీస్ ద్వారా వేరుగా ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుం దన్నారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ ఆర్ఓఆర్ లో ఏమైనా అనుమానాలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు తొందరపడి నిర్ణయం తీసుకోరాదని స్పష్టం చేశారు.భూమిపై ఎవరు ఉంటే వారికి హక్కు కాదని రికార్డుల ప్రకారంఉండాలన్నారు.దున్నే ప్రతి భూమికి ఒక సర్వే నంబరు తప్పనిసరిగా ఉండాలని, సాదా బైనామా విధానంలో దున్నే వారి పేరు విచారించి నిర్ధారించి రికార్డులో నమోదు చేయాలన్నారు. భూమి బదిలీ చేయుటకు నిర్ణయం అధికారం గుర్తుపెట్టుకోవాలన్నారు. భూహక్కుదారులతో మాట్లాడి ప్రతి నిర్ణయానికి తప్పనిసరిగా ఉత్తర్వులు ఉండాలన్నారు.ఉత్తర్వులు ఎఫ్ఎంబి ఒకటిగానే ఉండాలన్నారు.జాయింట్ ఎల్ పి ఎం ఉంటే పద్ధతి ప్రకారం అవగాహన లేకుండా చేస్తే సమస్య వస్తుందన్నారు.సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ 4 వ విడత రీ సర్వే కార్యక్రమంలో గ్రౌండ్ ట్రూతింగ్ దశలవారీగా జరుగుతోందని అందుకు సంబంధించిన నివేదికలు ప్రతిరోజు ఆర్డీవోలు తప్పనిసరిగా పంపించాలన్నారు. భూముల సబ్ డివిజన్ చేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ ఆఫీస్ ద్వారా దస్త్రాన్ని నడపాలన్నారు.వెబ్ ల్యాండ్ లో ఆ వివరాలు నమోదు చేయాలన్నారు. తిరస్కరించిన వాటికి సంబంధించి క్యాటగిరి వారీగా కారణాలు రాయాలన్నారు. వెబ్ ల్యాండ్ లో తేడాలుంటే అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలపాలన్నారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమి అతుక్కుని ఉంటే దాన్ని విభజించేందుకు అవకాశం త్వరలో రానుందన్నారు. ఇందుకోసం పాత సర్వే నెంబరు, తదితర వివరాలు ఈ ఆఫీస్ ద్వారా పంపించాలన్నారు. భూ నక్ష పోర్టల్ కు సంబంధించి దశల వారి కరెక్షన్ కు దస్త్రం సరి చేయుటకు సర్వే భూ రికార్డుల ఏడి ద్వారా తహసిల్దార్లు దస్త్రాన్ని తనకు పంపించాలన్నారు.అనాధీన భూములు చుక్కల భూముల చట్ట ప్రకారం సవరణ చేయాలన్నారు.వెబ్లాండు పోర్టల్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.పి జి ఆర్ ఎస్ మీ కోసం అర్జీలలో 3 శాతం అర్జీలు గడువు దాటి పరిష్కరిస్తున్నారని, 10 శాతం అర్జీలు మరల వస్తున్నాయన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు ఉయ్యూరు డివిజన్లో ఎక్కువగా అర్జీలు ఒకే అంశంపై మరలా వస్తున్నాయన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలకు ఆలస్యం చేయకుండా పరిష్కారం చూపాలన్నారు. జిల్లా మొత్తంలో 429 అర్జీలు మరల (రీ ఓపెన్) వచ్చాయని, అందులో ఒక్కో ఆర్డిఓకు 100కు పైగా అర్జీలు ఉన్నాయన్నారు.ఇంటి స్థలం ఇవ్వకుండానే పౌరులు లబ్ధి పొందినట్లు చూపడం సరికాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు తహసీల్దారులు వివిధ అంశాలపై లేవనెత్తిన అనుమానాలను జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓలు జి బాలసుబ్రమణ్యం బివిఎస్ హేలా షారోన్, సర్వే భూమి రికార్డుల ఏడి లక్ష్మణ్ , పలువురు తహసిల్దారులు, డీటీలు, సర్వేయర్లు తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


# భక్తుల శ్రేయస్సే ముఖ్యం: కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జిల్లాలోనీ ఏ దేవాలయాల్లోను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ లతో కలిసి తహసిల్దారులు, దేవాదాయ శాఖ అధికారులతో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు, డీఎస్పీలు జూమ్ మీటింగ్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మోపిదేవి, పెదకల్లేపల్లి, ఎనమలకుదురు, కృత్తివెన్ను నాగేశ్వర స్వామి దేవస్థానం తదితర ప్రభుత్వ ప్రైవేటు దేవాలయాలలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు.సంబంధిత యాజమాన్యాలతోనూ దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారులతోనూ పోలీసు, రెవెన్యూ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని భక్తులకు కావలసిన మంచినీరు, ఆహారము తదితర ఏర్పాట్లు సజావుగా అందేలా చూడాలన్నారు. జిల్లాలో దేవాలయాల వద్ద చిన్న ప్రదేశాలలో సామర్థ్యానికి మించి భక్తులను లోనికి ప్రవేశించకుండా తగిన నియంత్రణ ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ ప్రైవేటు అన్ని యాజమాన్యాల దేవాలయాలను సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లు, డిఎస్పీలు, సీఐలు ఎస్సైలు ముందుగానే ఆయా ప్రదేశాలను సందర్శించి సజావుగా పర్యవేక్షించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కావలసిన ఏర్పాట్లు చూడాలన్నారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగితే నిష్క్రమనకు ఎక్కువ దారులు ఏర్పాటు చేయాలన్నారు. దర్శనానికి ఎక్కువ సమయం పట్టే పక్షంలో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానికి ఆహారము, మంచినీరు అందించేలా చూడాలన్నారు.అంతేకాకుండా అంబులెన్సును, వైద్య శిబిరాలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కోనేరు తదితర ప్రాంతాల్లో కూడా సామర్థ్యానికి మించి భక్తులు నీటిలోకి దిగకుండా నియంత్రించాలన్నారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా రహదారి మార్గం సజావుగా పర్యవేక్షించాలన్నారు. వాహనాల పార్కింగ్కు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించి తగిన ఏర్పాటు చేయాలన్నారు.అలాగే మండలాల్లో వివిధ రకాల ముఖ్యమైన ఉత్సవాలు, జాతరలు జరిగే తేదీలను సిద్ధంగా ఉంచుకొని ఆయా రోజుల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వీ.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ దేవాలయాల వద్ద భక్తులు సురక్షితంగా ఉండేందు కోసం, శాంతిభద్రతలు పరిరక్షణ కోసం గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. సంబంధిత దేవాలయాల కార్యనిర్వాహణ అధికారులు దేవాలయాల వద్ద సమకూర్చవలసిన సౌకర్యాలపై పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. జనాల నియంత్రణకు ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి సీసీటీవీ ల ద్వారా డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.తొక్కిసలాట జరగకుండా దర్శనానికి వచ్చే భక్తుల కోసం అవసరమైతే క్యూ లైన్లు పెంచాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి దేవాదాయ శాఖ ఏసి సాంబశివరావు గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం పలువురు తహసిల్దార్లు డీటీలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాలు ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

**పుష్కర యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక రూట్ మ్యాప్**
**షటిల్ బస్సుల ప్రణాళిక**
**మహాశివరాత్రి ఏర్పాట్లపై దిశానిర్దేశం**
**అన్నప్రసాదాల పంపిణీ క్రమబద్ధీకరణకు ఆదేశాలు**
**అత్యవసర సేవలకు ప్రత్యేక కారిడార్**
**భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ సూచనలు**
**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**
**జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్**





ప్రజాప్రతినిధి రాజమహేంద్రవరం
2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో నగరంలోకి వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ సౌకర్యాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, కార్లు, ఆటోరిక్షాలు, మోటార్ సైకిళ్లు తదితర వాహనాలకు సంబంధించి సమగ్ర రూట్ మ్యాప్ రూపొందించాల్సిన అవసరంపై అధికారులతో సమాలోచన చేశారు. ప్రధాన కూడళ్ల సమీపంలో విస్తృత పార్కింగ్ స్థలాలు గుర్తించి, అక్కడి నుండి వివిధ ఘాట్లకు పుష్కర యాత్రికులను ప్రత్యేక షటిల్ బస్సుల ద్వారా తరలించి, తిరిగి అదే మార్గంలో చేరవేసే విధంగా ప్రత్యేక రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. రావులపాలెం, కాకినాడ వయా అనపర్తి కెనాల్ రోడ్డు మార్గం ద్వారా వచ్చే వేమగిరి సెంటర్ నుంచి ధవళేశ్వరం కాటన్‌పేట, బొమ్మూరు సెంటర్, వేమగిరి, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రూట్లను పరిశీలించారు. అలాగే వేమగిరి సెంటర్, ధవళేశ్వరం, బొమ్మూరు, మోరంపూడి, ఆర్టీసీ కాంప్లెక్స్, తూర్పు రైల్వే స్టేషన్ మార్గం, లాలాచెరువు, కాతేరు మీదుగా కోటిలింగాల రేవు వరకు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ మళ్లింపు, స్థానికుల వాహనాలకు ప్రత్యేక అనుమతుల జారీ వంటి అంశాలపై సమీక్షించారు.


గత అనుభవాల దృష్ట్యా సమన్వయం లోపిస్తే అత్యవసర సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొని, ముందస్తు ప్రణాళికతో ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆదేశం చారు. ఫిబ్రవరి 15 మహాశివరాత్రి సందర్భంగా ఘాట్ల వద్ద, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ముఖ్యంగా అన్నప్రసాదాల పంపిణీ క్రమబద్ధంగా జరిగేలా సంబంధిత శాఖలు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పుష్కరాలు, శివరాత్రి వేడుకలు విజయవంతం కావాలంటే ప్రజలు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు.

జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రధాన కూడళ్ల వద్ద అదనపు పోలీసు బలగాలు, ట్రాఫిక్ సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలను దశల వారీగా మళ్లించే ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అత్యవసర వాహనాలకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలని సూచించారు.

ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎస్డీసీ ఇంచార్జి ఆర్డీవో కె భాస్కర్ రెడ్డి, ఆర్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులు, రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్,సి ఐ కాశి విశ్వనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆలయ సేవకుల కోసం 'అమ్మవారి సేవ' యాప్ ప్రారంభం

## తిరుమల తరహాలో అమ్మవారి సేవకుల నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేందుకు దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తిరుమల శ్రీవారి ఆలయ తరహాలో ఇక్కడ కూడా సేవకుల (Volunteers) సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలనే దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలు ప్రకారం సేవకుల రిజిస్ట్రేషన్ జరుపుతుంది. ఇందులో భాగంగా సేవకుల రిజిస్ట్రేషన్, హాజరు పర్యవేక్షణ కోసం 'అమ్మవారి సేవ' (Ammavaa ri Seva) మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ తెలిపారు. సాధారణ రోజుల్లో 30 నుండి 40 వేల మంది, వారాంతాల్లో 50 నుండి 70 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ భారీ రద్దీని క్రమబద్ధీకరించేందుకు సేవకుల తోడ్పాటు ఎంతో అవసరమని ప్రభుత్వం భావించింది.తిరుమల తరహాలో ఇక్కడ కూడా సేవకులను పారదర్శకంగా వినియోగించుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు 'అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్' ఈ యాప్‌ను రూపొందించింది.

డిజిటల్ రిజిస్ట్రేషన్: సేవ చేయాలనుకునే భక్తులు ఈ యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు.

అటెండెన్స్ ట్రాకింగ్: అడ్మిన్లు క్యూఆర్ కోడ్ (QR Code) ద్వారా సేవకుల హాజరును డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తారు. దీనివల్ల సేవలో పారదర్శకత పెరుగుతుంది.

యాప్ ఫీచర్లు: 15 MB పరిమాణం ఉన్న ఈ యాప్‌లో సేవకులు తమ ప్రొఫైల్ మేనేజ్ చేసుకోవడం, సేవా చరిత్రను (History) చూసుకోవడం మరియు సేవా స్థితిని తనిఖీ చేయడం వంటి వసతులు ఉన్నాయి.క్యూ లైన్ల నిర్వహణ,అన్న ప్రసాదం, ప్రసాదం కౌంటర్స్, భక్తుల ఫీడ్ బ్యాక్ సేకరణ, ఆన్ లైన్ సేవా కౌంటర్స్, భక్తులకు మంచి నీరు అందించడం,ఉపాలయాల్లో క్యూ లైన్ల నిర్వహణను సేవకులు చేయవలసి ఉంటుందని ఈవో పేర్కొన్నారు.సేవకుల వినియోగం వలన ఆలయ నిర్వహణలో భక్తులకు, అధికారులకు మధ్య సమన్వయం పెరుగుతుందని ఆలయ వర్గాలు వెల్లడించాయి.

దేవస్థానంలో ఉచితంగా సేవ చేయాలనే ఆసక్తి ఉన్నవారు గూగుల్ ప్లే స్టోర్ నుండి 'అమ్మవారి సేవ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలని ఈవో ప్రకటించారు.

# రైజ్ నైపుణ్యంతో ఆర్థిక స్వావలంబన

- **మహిళల ఉపాధిని విస్తృతం చేసే కార్యక్రమాలు**
- **వన్ ఫ్యామిలీ - వన్ ఆంత్రప్రెన్యూర్ దిశగా అడుగులు**
- **కొనసాగుతున్న సోలార్ టెక్నీషియన్ శిక్షణ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రం ద్వారా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఆధునిక నైపుణ్యాలు, వ్యాపార నిర్వహణ పాఠాలు, డిజిటల్ పరిజ్ఞానం అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల ఉపాధిని విస్తృతం చేసే సమగ్ర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేక శిక్షణలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మార్గదర్శకత అందిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల్లో వ్యాపార నైపుణ్యాల పెంపు, చిన్న మరియు సూక్ష్మ వ్యాపారాల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు. "వన్ ఫ్యామిలీ – వన్ ఆంత్రప్రె న్యూర్" లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది. దీనివల్ల కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, సమాజంలో మహిళల సాధికారతకు దోహదపడుతుంది. రైజ్ కేంద్రం ద్వారా నిరంతర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ రంగం ప్రస్తుతం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతం కానున్నాయి.

# వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: నేడు దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు తమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేడు కార్మికుల సమ్మె ఉన్నందున నగరంలోని కంపాక్టర్ బిన్స్ లోని వ్యర్థాలను ముందు రోజు తొలగించేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగర పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు గురువారం సమ్మెలో పాల్గొనే అవకాశాలు ఉన్నందున, విధులకు హాజరు కానీ పక్షంలో, ప్రజలు ఆరోజు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయరాదని, మరుచటి రోజు అనగా ఫిబ్రవరి 13 శుక్రవారం తమ వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులు క్లాప్ వాహనాల ద్వారా వ్యర్థాలను సేకరిస్తారని కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

గురువారం 12, ఫిబ్రవరి 2026


## సమ్మెను విజయవంతం చెయ్యండి

**-సీపీఎం నేతల పిలుపు**




**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

బుధవారం జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు, ఆశా, అంగన్వాడి, ఆటో, పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. రవి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. బలరామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండలంలో పోస్టర్లు, బ్యానర్లు ఆవిష్కరిస్తూ మాట్లాడిన వారు - కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు కార్మిక నియమావళులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాల్లో ఇరవై తొమ్మిది చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు నియమావళులుగా మార్చడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు సత్తు కోటేశ్వరరావు, కార్యదర్శి భాష, సీఐటీయూ కార్యదర్శి రాజులపాటి చంటి, కుశలవ సంఘ నాయకులు నరేష్, తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

## రబీ వరి పంటలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

**-మండల వ్యవసాయాధికారి జె. భవాని**



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల పరిధిలోని నరశింగపాలెం, చొప్పరమెట్ల గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భవాని పాల్గొని రైతుల కు పలు సూచనలు చేశారు. రబీ వరి సాగులో పురుగులు, తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాల ని, ముఖ్యంగా ఆకుముడత తెగులు వల్ల ఆకులు తెల్లబడిపోయి పోటాకు దశలో పంటకు ఎక్కువ నష్టం కలుగుతుందని ఆమె తెలిపారు. ఆకుముడత నివారణకు పిలక దశలో క్లోరిపైరిఫాస్ లేదా ప్రొఫెనోఫాస్ లేదా మోనోక్రోటోఫాస్, చిరుపొట్ట దశలో కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ లేదా ఎసిఫేట్ లేదా క్లోరాంట్రినిలిప్రోల్ మందులను సూచించిన మోతాదులో నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం వరి పొలాలను సందర్శించి రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలపల్లిలో 15న మహాశివరాత్రి మహోత్సవం

**-ఏఎంసీ మాజీ చైర్మన్ గాంధీభవన్రాజు**



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పూలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత అమృత లింగేశ్వర దేవాలయంలో ఈ నెల 15వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం మహాశివరాత్రి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనునట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు,శాశ్వత ధర్మకర్త గొట్టుముక్కలసుశీల దేవి తెలిపారు. 15వ తేదీన ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి పది గంటల వరకు స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంతో అద్భుతమైన మహత్యం కలిగిన స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని గాంధీ భవన్రాజు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి పాల శ్రీనివాస్, వి శ్రీహరి రాజు, గంట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పూలపల్లిలో గాంధీ మెగా పార్క్ నిర్మాణానికి శ్రీకారం

**శంకుస్థాపన చేసిన ఏం సి మాజీ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు**



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో గాంధీ మెగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ మెగా పార్క్ నిర్మాణానికి మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 సంవత్సరం నుంచి పూలపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.పూలపల్లి ప్రజలకు కుటుంబం తో కలసి పార్కు లో గడపాలనె ఉద్దేశ్యం తో పార్కు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పార్క్ ప్రాంతంలోని కొంత స్థలాన్ని కృష్ణ బలిజ సంఘం, బేడ బుడగ సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనాలకు కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో స్మశాన వాటిక ప్రాంతంలో సొంత నిధులతో స్నాన ఘట్టం స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్మశాన వాటిక అన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. రాబోయే కాలంలో పూలపల్లి గ్రామంలో మంత్రి నిమ్మల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గాంధీ భగవాన్ రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి పాలా శ్రీనివాస్, వి శ్రీహర్రాజు, గంట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### గణపతిరావు కు హిందీలో పిహెచ్.డి. అవార్డు ప్రదానం

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుంచి హిందీలో పిహెచ్.డి. ని గణపతి రావు పూర్తి చేశారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో వీసీ పిహెచ్.డి. పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. పిఆర్ ప్రభుత్వ కళాశాల, కాకినాడ హిందీ విభాగాధిపతి డాక్టర్ పి. హరి రామ్ ప్రసాద్ మార్గనిర్దేశంలో గణపతి రావు ఓంప్రకాష్ వాల్మీకి కథలలో దళిత చైతన్యం అనే అంశంపై పార్ట్ టైం విధానంలో పిహెచ్డిని పూర్తి చేశారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి హరిప్రసాద్‌ను అభినందించారు.

# భయం భయంగా దళిత వాడలో దెయ్యం..?

- మాంత్రికులను పూజారులను మసీదు గురువులను ఆశ్రయిస్తున్న దళిత కాలనీ వాసులు..
- కళా జాతర ఏర్పాటు వారి భయాన్ని పోయే విధంగా చూడాలని.....
- రాత్రులు బయట తిరగాలంటే భయం భయం అంటున్నా కాలనీవాసులు..
- పక్క ఊరి ఉన్న బంధువుల ఇంటికి తరలిపోతున్న కాలనీవాసులు..

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో గల ఉదయ భాస్కర్ కాలనీ లో సుమారు 150 కుటుంబాలు దళితులు జీవిస్తున్నారు గత కొంత కాలం నుండి దళితులు అనారోగ్య కారణాలవల్ల ఇంకా ఇతర కారణాల వల్ల మృత్యువాత పడుతూ ఉండటం తో అక్కడ ఉన్న కొంతమంది కొంతకాలం నుండి కొలుపులు చెయ్యకపోవడం వలన మన ప్రాంతంలో ఎర్ర మారి ఇంకా దెయ్యాలు తిరుగుతున్నాయి అనే ప్రచారం ఆ నోట ఈ నోటా మాట్లాడుకోవడంతో మనకి ఏదో జరుగుతుంది అని తెలపటంతో రాత్రులు బయట తిరగాలంటే ప్రజలు భయపడుతున్నారు అలాగే కొంతమందికి రాత్రులు అక్కడ ఎవరో శబ్దాలు చేస్తున్నట్టు కంటి ముందు నుండి ఎవరు వెళుతున్నట్టు అనిపిస్తున్నాయని అలాగే రాత్రులు విపరీతంగా కుక్కలు మొరగడంతో చిన్నపిల్లలు విపరీతంగా ఏడుస్తున్నారని ఏదో మనకి జరుగుతుంది ఎవరో పిలుస్తున్నట్టు అనిపిస్తుంది అని కొందరు వాపోతున్నారు ఇక్కడ దెయ్యాలు తిరుగుతున్నాయని అమ్మవారికి గత కొంతకాలం నుండి మనం పూజలు



పురస్కారాలు చేయటం లేదని కొంతమంది ఇలాగ అనేక అపోహల్లో ఇక్కడ వినిపిస్తున్నాయి అక్కడ ఉన్న ప్రజలు అనేక భయాందోళనకు గురవుతున్నారు ఇదే అదునుగా కొంత మంది మీకు ఎవరో ఏదో చేశారు అంటూ అసలే ఇప్పుడు పోలవరం ప్యాకేజీ వచ్చి అందరి వద్ద డబ్బులు నిండుగా ఉండటంతో వారి భయాన్ని ఆసరా చేసుకొని పూజలు పుం ✓స్కారాల పేరుతో డబ్బులు వృధా చేసే విధంగా చూస్తున్నారనేది వినికిడి కావున ప్రభుత్వ అధికారులు వారు స్పందించి వారి వారి ప్రాంతంలో ఏమీ లేదని కళా జాతరను ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి వారి మూఢనమ్మకాలను దూరం చేస్తే బాగుంటుంది అని కొంతమంది గ్రామ పెద్దలు కోరుకుంటున్నారు.

# అధికారులను అభినందించిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

జనవరి మాసం 25వ తేదీ నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు నిర్వహించిన అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహిం చినందుకు ఆర్.మహేష్ కుమార్ అధికారులను అభినందించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాల నిర్వహణపై అధికారుల అనుభవాలను జరిగిన లోటుపాట్లను ఉత్పన్నమైన సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు కమిటీ సభ్యుల సమన్వయంతో కళ్యాణోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరింతగా పటిష్ట ఏర్పాట్లు గావించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేలా భవిష్యత్తు లో మరిన్ని వసతుల కల్పనకు పలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు అనుభవాలను జిల్లా కలెక్టర్ ఎస్పీ , జిల్లా రెవెన్యూ అధికారితో ఈ సందర్భంగా పంచుకున్నారు. గతంలో కన్నా ఈ ఏడాది కళ్యాణోత్సవాలను రెండింతలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అధికారులు సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత ప్రాతిపదికన కళ్యాణ మండపం బస్టాండు మరుగుదొడ్లు నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవానికి ఇతర జిల్లాల నుండి భక్తులు తాకిడి పెరుగుతోందన్నారు. కమ్యూనికేషన్ నెట్వర్క్ పెంచాలని గజమాల కమిటీతో చర్చలు నిర్వహించాలని పార్కింగ్ స్థలాలను పెంచాలని డ్రోన్ సీసీటీవీ కెమెరాలతో నిఘా వ్యవస్థను ఎల్ఈడి స్క్రీన్ ల సంఖ్యను కంపార్ట్మెంట్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దర్శనానికి సంబంధించి క్యూ లైన్‌లో ఏర్పాట్లను విస్తరించాలన్నారు. షాపులు నిర్వహణలో క్రమబద్ధీకరణ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రసంగిస్తూ అధికారుల సమర్థ సమన్వ యంతో ఉత్సవాలు సఫలీకృతం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. మాధవి ఆర్డిఓ లు పి. శ్రీకర్ డి. అఖిల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బ్లడ్ కాన్సర్ చిన్నారికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల క్రమం తప్పకుండా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ ఫిబ్రవరి నెల మొదటి సాయంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుమండలం, సూర్య కాలనీ తలారి మనోజ్ వయసు ఐదు సంవత్సరములు . ఈ అబ్బాయికి బ్లడ్ క్యాన్సర్ ప్రతి నెల మెడిసిన్ కు చాలా ఖర్చు అవుతుందని తండ్రి ఒంటరి సంపాదన మీద ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉందని సహాయం చేయమని జై భీమ్ యువసేన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు రాయపూడి భవానీ ప్రసాద్ అడగడంతో స్కూల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగం ఇంటి కి వెళ్ళి ఆ బాబు ను జీవీఎస్ వి ఆర్ ఎం మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో జాయిన్ చేసుకుని ఒక ఐదు నెలల వరకు మెడిసిన్ కు దాతల్ని అడిగి ఏదో విధంగా సహకరిస్తానని చెప్పి. జై భీమ్ యువసేన ఫౌండేషన్ వారిని అడగడంతో ఈ రోజు జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు ఈరోజు విరాళం పది హేను వేల ఐదు వందలు అందించడం జరిగింది .జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ నీతులు చెప్పే లక్ష నాలుకల కంటే సాయం చేసే ఒక చేయి చాలా గొప్పది. పాలకొల్లు ఆపద్బాందు వాలంటరీ బ్లడ్ బ్యాంక్ అధినేత ఈదుపల్లి శ్రీధర్ భీమ్ యువసేన ఫౌండేషన్ ఫౌండేషన్ సభ్యులందరినీ అభినందించి ఇటువంటి చక్కటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారూ. జై భీమ్ యువసేన ఫౌండేషన్ కు ఆపద్బాంధవ బ్లడ్ బ్యాంక్ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు.



### బెస్ట్ గైనకాలజిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ మాధురిని సత్కరించిన మంత్రి నిమ్మల



**ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్, డాక్టర్ యర్రా మాధురిని బెస్ట్ గైనకాలజిస్ట్ అవార్డును పొందిన సందర్భంగా ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల దుస్సాలువతో డాక్టర్ మాధురిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ చిన్నమిల్లి గణపతి, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు,పొట్నూరి శ్రీనివాస్,సురేష్, గోపి తదితరులు వున్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కని దర్శనం కలిగించాలి
- వృద్దులు,విభిన్న ప్రతిభావంతులకు,గర్భిణీ స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- సిసి కెమెరాలు, డ్రోన్లతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి
- తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల నిర్వహణ జరగాలి
- ఫెర్రీ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా ఏర్పాట్లు చేయాలి
- త్రాగునీరు, పారిశుధ్యంనకు ప్రాధాన్యత ఇవ్వాలి
- పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్ష

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలలో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కని దర్శనం కలిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 15వ తేదీన పట్టిసీమలో జరుగు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడతో కలిసి బుధవారం పట్టిసం రివర్ ఇన్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టిసీమలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కలిగేలా క్యూ లైన్లు నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు తగిన రీతిలో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముఖ్యంగా క్యూ లైన్లలో తొక్కిసలాట జరగకుండా క్యూలైన్ల నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వృద్దులు, విభిన్న ప్రతిభావంతులకు దర్శనంలో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాటు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల రద్దీకి తగ్గట్టుగా సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, అలాగే త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, ముఖ్యంగా గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులు స్నానం ఆచరించే , గోదావరి వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులు కొరకు తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణాల్లో విద్యుత్ దీపాలు, భక్తులకు వివిధ సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. అలాగే ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, భక్తుల సంఖ్యకు అనుగుణంగా వివిధ డిపోలు ద్వారా ఆర్టీసీబస్సులు నడపాలన్నారు. త్రాగునీరుకు హ్యాండ్ పంపులు, విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలనీ, ఈ ఉత్సవాలు సమయంలో మద్యం షాపులు మూసివేయించాలని, అక్రమ మద్యం, బెల్ట్ షాపులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

వాహనాలు పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. నదీ స్నానం ఘాట్లు, పిండ ప్రధానం ఘాట్లు, మహిళల స్నానాలు ఘాట్లకు మార్గాలు తెలియజేసే బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులను నదిని దాటించే సమయంలో ఫెర్రీ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం అందించేందుకుగాను గోదావరి నది వెంబడి 108 వాహనాలు, వైద్య కేంద్రాలు, మోటారు బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. మూడు రోజులలో గోదావరి నదిలో భక్తులను తరలించేందుకు భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పంట్లు, లాంచీలను ఏర్పాటు చేయాలనీ, వాటి సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా త్రాగునీటి ఎక్కడా కొరత లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. జెట్టీలు, బోట్లు, తదితర వాటికి ఆయా శాఖ అధికారులు పరిశీలించి ఫిట్నెస్ సర్టిఫి కెట్లు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీవో యం. వి.రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, డిఎస్పీ యం.వెంకటేశ్వర రావు, దేవ స్థానం పొందరు వంశస్థులు రాజా కొచ్చర్లకోట వీరభద్రరావు, దేవస్థానం ఇవో సి.హెచ్.వెంకటలక్ష్మి, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాలు -2027 ఇప్పటి నుండే తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి

- స్నాన ఘట్టాలు అందుకు అనుగుణంగా మిగతా ఏర్పాట్లపై నివేదికలు సిద్ధం చెయ్యాలి.
- గోదావరిపుష్కరాలు -2027 సమీక్ష సమావేశంలో వివిధ శాఖలు జిల్లా అధికార్లకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పోలవరం మండలం పట్టిసీమ టూరిజం రివర్ ఇన్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన గోదావరి పుష్కరాలు -2027 సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. శాఖలు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లుపై ఇప్పటికే రెండు పర్యాయములు సమావేశాలు నిర్వహించు కున్నామని అన్నారు. గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే అన్నిశాఖలు అధికారులు ముందస్తు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా స్నాన ఘట్టాలను గుర్తించడం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, వైద్యశిబిరాలు, భద్రత, జనసమూహ నిర్వహణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవలు సమన్వయం చేయడం వంటి అంశాలుపై వివరణాత్మక నివేదికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. గతంలో ఉన్న స్నానఘట్టాలు ఈ సారి స్నానఘట్టాలు ఏమైనా పెరిగినాయా, పెంచవలసిన అవసరం ఉందా క్షేత్రసాధ్యిలో పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రస్తుత స్థానఘట్టాలకు రిపేర్లు ఉన్నచో వాటి పూర్తిస్థాయి అంచనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేదుకు తగిన ఏర్పాట్లు, పిండప్రదానాలు, దర్శనాలు అనంతరం దగ్గరలో ఏఏ ప్రముఖ దేవాలయాలు వెళ్తారు వివరాలను సిద్ధం చెయ్యాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీవో యం.వి. రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, డిఎస్పీ యం.వెంకటేశ్వర రావు, దేవస్థానం పౌండరు వంశస్థులు రాజా కొచ్చర్లకోట వీరభద్రరావు, దేవస్థానం ఇవో సి.హెచ్.వెంకటలక్ష్మి, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చికెన్ వ్యర్థాలు తరలించే వ్యక్తికి 3 లక్షల జరిమానా

## ఏలూరు, కృష్ణా జిల్లాల పరిధిలో 30 కేసులు నమోదు.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే అక్రమ చికెన్ వ్యర్థాల రవాణాపై అధికారులు ఉక్కుపాదం.పెదపాడు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన ముంగర మధు దీపక్ అనే వ్యక్తి పై 30 కేసుల్లో నిందితుడైన వ్యక్తికి రూ 3 లక్షల భారీ జరిమానాను పెదపాడు తాసిల్దార్ ఏ. కృష్ణ జ్యోతి విధించారు.ప్రజల ఆరోగ్యానికి,పర్యావరణానికి ముప్పు కలిగించే చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాపై ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, నూజివీడు డిఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో పెదవేగి ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్, పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను, పెదపాడు తహసీల్దార్ కృష్ణ జ్యోతి కలిసి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపారు. పెదపాడు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన ముంగర మధు దీపక్ అనే వ్యక్తి గత కొంత కాలంగా చట్టవిరుద్ధంగా చికెన్ వ్యర్థాల రవాణా చేస్తూ, పర్యావరణ కాలుష్యానికి ప్రజా ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్నాడన్న అభియోగంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిందితుడిపై 2021 నుండి 2025 వరకు వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 30 కేసులు నమోదయ్యాయి.పెదపాడు: 24 కేసులు, హనుమాన్ జంక్షన్: 02 కేసులు, ముసునూరు: 02 కేసులు, గన్నవరం : 01 కేసు, చాట్రాయి: 01 కేసులలో బైండోవర్ చేసినా అధికారులు.బైండోవర్ షరతుల ఉల్లంఘించినందుకు,భారీ జరిమానా విధించారు. ఏడాది 14-10-2025న పెదపాడు తహసీల్దార్ ఎదుట మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేయబడ్డాడు.అయినప్పటికీ, పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మళ్లీ నేరానికి పాల్పడి సంఘటనలు కొనరావతమయ్యాయి. బైండోవర్ షరతులను ఉల్లంఘించాడు. దీనిపై స్పందించిన అధికారులు,నిందితుడి చేత రూ. 3,00,000/- ప్రభుత్వానికి జరిమానాగా విధించారు.ఇది అక్రమ రవాణాదారులకు గట్టి హెచ్చరిక ఈ సందర్భంగా పెదపాడు పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమ రవాణాదారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మా ప్రథమ ప్రాధాన్యత. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను స్పష్టం చేశారు.



## ప్రారంభమైన నగరవనం నిర్మాణం.

చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవతో ప్రారంభమైన మరో ప్రాజెక్ట్
రాష్ట్రంలోనే తొలిసారిగా నగరవనంలో వర్చువల్ జంగిల్ సఫారీ ఏర్పాటుకు సన్నాహాలు



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడి పట్టణానికి సమీపంలో పట్టణపరిసర ప్రాంత ప్రజలకు వినోదాన్ని అందించేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా నగరవనం నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.పట్టణ శివారు ఫాతిమాపురంలో ఏర్పాటు చేసే నగరవనం లో చేపట్టవలసిన పనులను మంగళవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి తో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్చించారు.నగరవనం స్వాగత ద్వారం ఏర్పాటు ఆకర్షణీయంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.నగరవనం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెద్దలకు, పిల్లలకు వినోదంగా ఉండేలా ఏర్పాటు చేయాలని రోషన్ కుమార్ పేర్కొన్నారు.అందర్నీ ఆకర్షించే విధంగా వర్చువల్ జంగల్ సఫారీ, ప్రకృతి శోభను ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు, సందర్శకులకు అనువైన క్రికెట్ టర్ఫ్ , క్రీడ మైదానం క్యాంటీన్ వంటి వసతి సౌకర్యాలు కల్పించి రాష్ట్రంలో వినూత్న రీతిలో రూపొందించాలని సూచించారు.

## మానవతా' స్వచ్ఛంద సంస్థ జిల్లా చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అదృశ్యం.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఈనెల 9 నుంచి కనిపించకుండా పోయిన నాగేశ్వరరావు.. భార్య ఫిర్యాదుతో ఏలూరు టూ-టౌన్ పోలీసుల కేసు నమోదు. రంగంలోకి పోలీసులు: డీఎస్పీ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు టీముల పోలీసు బృందంతో ముమ్మరంగా సాగుతున్న గాలింపు చర్యలు చేపట్టారు. చివరి సిగ్నల్ ఆధారంగా మలవల్లి సమీపంలో చివరిగా రికార్డైన నాగేశ్వరరావు మొబైల్ సిగ్నల్. టెక్నాలజీ సాయం సీసీ ఫుటేజీలు, కాల్ డేటా ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు. నాగేశ్వరరావు అదృశ్యంపై మానవతా సంస్థ సభ్యులు, కుటుంబ సభ్యుల ఆందోళన చెందుతున్నారు.ద

## బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం బండారులంక పంచాయితీ అంబేద్కర్ నగర్ కు చెందిన పులుసు గంటి రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బాధితుడు రాజు వైద్యం నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని మంగళవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు బాధితుడు రాజు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,వైసిపి నాయకులు వేగిరాజు సాయిరాజు,మాజీ సొసైటీ చైర్మన్ తోట శ్రీను,పినిపే జయరాజ్, నేలపూడి సుగంధ కుమార్,కంచర్ల జాన్సన్,పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు పులుసుగంటి నితిన్ కుమార్, బుద్ధసాగర్,జయశేఖర్,గుడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్. పురం.



మండల కేంద్రం విఆర్ పురంలో గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారు పని చేస్తున్న పాఠశాల లోని 6 తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 382 మంది బాల, బాలికలకు సురక్షితమైన తాగునీరు అందించ టం కోసం, బుధవారం సుమారు రూ.60 వేల రూపాయల విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్ ను తమ సొంత పైకంతో కొనుగోలు చేసి మానవత్వం చాటుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులకు తాగునీరు అందించేందుకు తమ సొంత పైకంతో, పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించిన జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి - 2 చిచ్చడి. బాబురావు అభినందిం చారు. ఈ సందర్భంగా ఎంఇఒ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అన్ని చేయలేవని, మనం పనిచేసే పాఠశాలలకు, అక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మనవం తుగా, మనం ఏదో ఒకటి చేయాల్సిన అవస రం ఉందని ఆయన గుర్తు చేశారు. వి.ఆర్. పురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయిని, ఉపాధ్యా యుల ఆలోచనా తీరును ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సోడె.అజయ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మానె.వెంకటలక్ష్మి, చిక్కా. రాజేశ్వరి, కుంజా.అనురాధ, సున్నం. చంద్రరావు, కారం.సత్తిబాబు, కూర.ప్రసాద్, పి.రాజేష్, ఎండి. అన్వర్, గడ్డం.శ్రావణి, కె.శ్యామల, కె.శిరోమణి, జి.చైతన్య, భూష ణం, బొర్రా.నవీన్ కుమార్, వెంకటకృష్ణ, కె.రమేష్, తెల్లం. సుబ్బారావు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీడీఏ ముందు అఖిలభారత రైతు కూలీ సంఘం ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు



అటవీ ఉత్పత్తుల రేట్లు పెంచాలని కోరుతూ చింతూరు ఐటిడి ఎ ముందు అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు (ఎ ఐ కె యంయస్) కుంజా దూలయ్య ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో రామ తులసి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐటీడీఏ ముందు గిరిజన రైతులతో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులైన చింతపండు, కొండచీపురులు, జిగురు మొదలగు ఉత్పత్తులపై కొత్తగా రేట్లు పెంచి కొనుగోలు చేయాలని ధర్నా నిర్వహించారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో జీడిపప్పు తయారీ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరారు. జీడి పంట, అటవీ ఉత్పత్తుల మీద కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వం లాభాలు గడిస్తున్నా రైతులకు గిట్టుబాటు ధరలు పెంచడం లేదన్నారు. జీడి పప్పు పంట ఇతర దేశాలకు 75% ఎగుమతి అవుతుందని ప్రతి సంవత్సరం 60 కోట్ల రూపాయల లాభాలు గడుస్తుందని పేర్కొన్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల జీడిపిక్కలు వ్యాపారం జరుగుతుందన్నారు. కదిరి మామిడి సెంటర్లో ప్రతి ఏడాది 60 కోట్ల రూపాయల పైగా దళారీలు వ్యాపారం చేస్తున్నారని ఆదివాసి రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్మే సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే చింతపిక్కలను 20 రూపాయలకు కొనుగోలు చేసి,పొడి చేసిన అనంతరం ఇతర దేశాలకు 400 రూపాయలు అమ్మి దత్తిపొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ?100 సంపాదిస్తుందే కానీ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులైన ఉసిరి, జిగురు, కరక్కాయ, చీపుర్లు, ఇందు గా పిక్కలు, కాఫీ, రాజ్మా గింజలు దేశంలోని పెద్ద ఫ్యాక్టరీలకు, దేవాలయాలకు ఎగుమతి చేసి కోట్లాది రూపాయలు గడుస్తుందని పేర్కొన్నారు. అటవీ ఉత్పత్తులపై స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం 50 శాతం గిట్టుబాటు ధరలు చెల్లించాలని, అలా గిట్టుబాటు ధరలు పెంచుకోవాలంటే, తూకాలలో మోసాలు జరగకుండా ఉండాలంటే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. గిట్టుబాటు ధరల కోసం, వ్యాపారస్తుల దోపిడి మోసాలను అరికట్టడానికి ఐటిడిఏ ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడాలని కోరారు. తమ డిమాండ్లలో అటవీ ఉత్పత్తులు సేకరించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయల నష్టపరిహారం మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాలని, ఎకరానికి వడ్డీ లేని రుణం 20వేలు ఇవ్వాలని, జీడి పండ్ల నుండి రసం తీసుకుని ఉపయోగించే యూనిట్లు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, వాతావరణం అనుకూలించక జీడిపంట నష్టపోతే హెక్టార్కు లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, పనసకాయ గింజలు కేజీకి ?100 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కత్తుల బాల రెడ్డి, ఐ రమణ, కుంజా విక్రమ్, పోడియం పోదయ్య, సున్నం సిద్ధు , వంజం మూర్తి, వంజం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పెడల్ ఫర్ ఫ్రీడమ్ సైకిల్ యాత్ర

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ మరియు రెడ్ రోప్ ఉద్యమం సంయుక్త ఆధ్వర్యంలో "పెడల్ ఫర్ ఫ్రీడమ్ అనే సందేశంతో నిర్వహించిన సైకిల్ యాత్రలో ఈగల్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య కళాశాల సిబ్బంది, రెడ్ రోప్ సైకిల్ ఆర్గనైజర్ క్రిసోలైట్ , ఈగల్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డ్రగ్స్ దుర్వినియోగం గురించి మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వమని, వారి వివరములను గోప్యంగా ఉంచబడినవి తెలపడమైనది. ఎన్ డి పి ఎస్ చట్టాలను గూర్చి వివరిస్తూ, వాటిలో చిక్కుకున్నట్లయితే వారి జీవితం ఎలా నాశనమవుతుందో తెల్పడమైనది.డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని కోరడమైనది.విద్యార్థులకు మెంటల్ హెల్త్, హ్యూమన్ ట్రాఫికింగ్, యాక్సెస్ టు జస్టిస్, సెక్స్ ఎడ్యుకేషన్ మరియు హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి కూడా అవగాహన కల్పించడమైనది ,చివర్లో విద్యార్థినీ విద్యార్థులచే డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించడమైనది.

## దేవిడ్ కొమనపల్లిని మర్యాద పూర్వకంగా కలిసిన అమలాపురం కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మన్నా జూబ్లీ చర్చెస్ సీనియర్ పాస్టర్ కార్ల్. డేవిడ్ కొమనపల్లి బుధవారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ యన్నభత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులు వాడకంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఆత్మ పథకంలో నానో ఎరువులపై శిక్షణ
- కాజులూరు మండల వ్యవసాయ అధికారి అశోక్.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో దిగుబడులు స్థిరంగా లేకపోవడం రైతులకు పెద్ద సవాలుగా మారిందని ఈ నేపథ్యంలో దీన్ని అధిగమించడానికి నూతన సాంకేతికతగా నానో ఎరువులు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నాయని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ పేర్కొన్నారు.తక్కువ పరిమాణంలో ఎక్కువ ప్రయోజనం అందించే ఈ ఎరువులు రైతులకు అధిక లాభాలు అందించే సామర్థ్యం కలిగి ఉన్నాయనీ మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రమైన కాజులూరులో ఆత్మ పథకంలో భాగంగా నానో ఎరువులు వినియోగించడంపై రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ నానో సాంకేతికతను ఉపయోగించి తయారు చేసే సూక్ష్మ పరిమాణంలోని ఎరువులనే నానో ఎరువులు అంటారని ఇవి మొక్కలకు అవసరమైన పోషకాలను నేరుగా సమర్థవంతంగా అందిస్తాయనీ సాధారణ ఎరువులతో పోలిస్తే నానో ఎరువులు మొక్కలు సులభంగా గ్రహించగలిగే విధంగా రూపకల్పన చేయబడ్డాయని ఆయన పేర్కొన్నారు. నానో ఎరువుల వల్ల తక్కువ ఖర్చు - ఎక్కువ లాభం ఉంటుందని నానో ఎరువులు తక్కువ పరిమాణంలోనే ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయనీ ఉదాహరణకు, ఒక బస్తా యూరియాకు బదులుగా చిన్న పరిమాణం నానో యూరియా సరిపోతుందనీ దీనివల్ల రవాణా ఖర్చులు, నిల్వ ఖర్చులు తగ్గుతాయనీ పోషకాల సమర్థ వినియోగం సాధారణ ఎరువులలో పెద్ద భాగం నేలలోనే వృథా అవుతుందనీ కానీ నానో ఎరువులు మొక్కలు నేరుగా గ్రహించేలా ఉండటం వల్ల పోషక నష్టం తగ్గుతుందన్నారు. సహకార సంఘ అధ్యక్షుడు యాళ్ళ వెంకటరమణ మాట్లాడుతూ దిగుబడి పెరుగుదల సరైన సమయానికి నానో ఎరువులు ఉపయోగిస్తే పంటల పెరుగుదల మెరుగవుతుందనీ పంటల దిగుబడి 8-15% వరకు పెరిగే అవకాశముందనీ పర్యావరణ పరిరక్షణరసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల మరియు నీటి కాలుష్యం పెరుగుతుందనీ తెలిపారు.నానో ఎరువులు తక్కువ పరిమాణంలో ఉపయోగించబడటం వల్ల కాలుష్యం తగ్గుతుందనీ నేల ఆరోగ్యం మెరుగుదల నేలలో పోషకాల సమతుల్యతను కాపాడటంలో నానో ఎరువులు సహాయపడతాయనీ ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ శ్యామ్ తెలిపారు.ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుతుం దని దిగుబడి పెరిగి మార్కెట్లో అధిక ఆదా యం పొందవచ్చనీ పంట నాణ్యత మెరుగ వుతుందనీ దీర్ఘకాలంలో నేల ఆరోగ్యం మెరుగుపడి స్థిరమైన వ్యవసాయం సాధ్యమవు తుందినీ నానో ఎరువులు వ్యవసాయ రంగంలో ఒక ఆధునిక పరిష్కారంగా నిలుస్తున్నాయనీ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందించడంలో ఇవి రైతులకు మేలుకలిగిస్తున్నాయన్నారు. సరైన మార్గదర్శకత్వంతో శాస్త్రీయ సలహాలతో నానో ఎరువులను ఉపయోగిస్తే రైతులు అధిక లాభాలు పొందగలరనీ భవిష్యత్తులో నానో సాంకేతికత ఆధారిత వ్యవసాయం మరింత విస్తరించి, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించనుందనీ ఆత్మ కమిటీ డైరెక్టర్ వెలుగుబంట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు యాళ్ళ సత్యానారాయణ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ కాజులూరు వ్యవసాయ శాఖ సహాయకులు సౌమ్య, సత్య , సాహిత్య రైతులు , కౌలు రైతులు పాల్గొన్నారు.

## రిషి విద్యాలయ విద్యార్థుల ఐఐటీ పోటీ పరీక్షల్లో అద్భుత ప్రతిభ



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయాకి చెందిన విద్యార్థులు ఐఐటీ పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. నిర్వహించిన పోటీ పరీక్షల్లో పలువురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు. గ్రేడ్ 6 నుండి గౌతమ్ లిఖిల్, సాత్విక్, సాత్విక్ నాగ, ప్రేరణ రెడ్డి, గగన్ గీత్ రెడ్డి, జతిన్ కుమార్ రెడ్డి మరియు గ్రేడ్ 7 నుండి మధు, ఆదిత్య సాయి, రితిక, శాలిని ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో డీన్ భాస్కర్ రెడ్డి గారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూపా సింగ్ మాట్లాడుతూ.. "విద్యార్థుల నిరంతర శ్రమ, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో ఇంకా ఉన్నత ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ... "మన విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధన వైపు ముందుకు సాగుతున్న తీరు ఆనందంగా ఉంది అని అభినందించారు. ఏ.ఓ. రంగారెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారి విజయాలు పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చాయని తెలిపారు.

## రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తాం

### ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తామని, ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి



జెఎన్‌పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, అరటి ఎగు మతి దారులు, వాటాదా రులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు రూ.10,000/- ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఇందుకోసం కోటి రూపాయలు ఇన్సెంటివ్లను ప్రభుత్వం అందజేయనుందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు తాడిపత్రి నుంచి రైలు ద్వారా అరటిపండ్ల ఎగుమతి చేపట్టేందుకు, అవసరమైన సహకారం అందించేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన మంత్రులు, కార్యదర్శుల కాన్ఫరెన్స్‌లో అరటి ఎగుమతులు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు.ప్రభుత్వం నుంచి అవస రమైన సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగాఉన్నామని, ఇన్సెంటివ్ విషయమై హార్టికల్చర్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. అరటి రైలు ఒకసారి విజయవంతం అయితే దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని,ఎగుమతి దారులు రైలు ద్వారా అరటి పండ్ల ఎగుమతిని వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లోనూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, అరటి ఎగుమతిదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియామకం



ప్రజా భూమి, ధర్మవరం

భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియమితుల య్యారు. పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తన నియామకానికి సహకరించి ప్రోత్సహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కు, నారా కొండయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో హరీష్ బాబు నారా కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హరీష్ బాబు, నారా కొండయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... పార్టీపై నిబద్ధతతో, రైతు సంక్షేమంపై అంకితభావంతో పనిచేసే నాయకులను పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. నారా కొండయ్య కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమితులవడం రైతు సమస్యల పరిష్కారానికి మరింత బలాన్నిస్తుంది. ఈ సందర్భంగా నారా కొండయ్య మాట్లాడుతూ ... బీజేపీ సీనియర్ నాయకుల సూచనలు, సలహాలను పాటిస్తూ ధర్మవరం నియోజకవర్గంలో ముఖ్యంగా మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి, రైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్లూరుచంద్ర, బిజెపి మాజీ మండల కన్వీనర్ చిగిచెర్ల అరవింద్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా కొండయ్యకు అభినందనలు తెలిపారు.

## మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు పరచండి : ఎస్ టి యు




ప్రజాభూమి ఎన్ పి కుంట

మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీయూ నాయకులు హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ఫిబ్రవరి 13న లెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి. అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పిఆర్సి ఆలస్యమవుతున్నా కనీసం పిఆర్సి కమిటీ కూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పిఆర్సి ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి నెల నెల వేళల్లో నష్టపోతున్నా, నష్ట నివారణ చర్యలో భాగంగా మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పిఆర్సి కమిటీని నియమించి, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పిఆర్సి డిఏ బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎస్, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల చూచికి అనుగుణంగా చెల్లించాల్సిన డిఏలు నాలుగు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయని, పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పదవీ విరమణ చేసిన మరుసటి రోజే పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివయ్య, వెంకట్రామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి , పూర్ణానంద రెడ్డి, ముషీర్ అహ్మద్, శంకర్, హబీబుల్లా, రామ్మోహన్ ,లాలీ సార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పై పార్లమెంటులో ప్రసంగిస్తున్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

కేంద్ర బడ్జెట్ 2026--27పై బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రినీ అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, ప్రజా వ్యయాల మధ్య సమతుల్యతతో వికసిత్ భారత్ పునాదులు బలపడుతున్నాయని పేర్కొన్నారు. 5.57% వ్యయ పెరుగుదల సమగ్ర వృద్ధి, దీర్ఘకాలిక అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అనంతపురం వాతావరణ సవాళ్లు, వ్యవసాయ బలం అనంతపురం జిల్లాలో తీవ్ర వాతావరణ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్ పేరుగాంచిన ఈ ప్రాంతంలో వ్యవసాయం జీవన కేంద్రబిందువు. నీటి పునరుద్ధరణలో ప్రజల కృషిని ప్రధాని గుర్తించినందుకు కృతజ్ఞతలు. 7,000o మొక్కలు నాటడం భూగర్భ జలాలు, పచ్చదనాన్ని పెంచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీన్ని ప్రజోద్యమంగా అభివర్ణించారని గుర్తు చేశారు. స్థిర వ్యవసాయం, ప్రధాన మంత్రి ధన్-ధాన్య యోజన బడ్జెట్‌లో స్థిరమైన వ్యవసాయ దృష్టి అనంతపురం అవసరాలకు అనుగుణం. తక్కువ ఉత్పాదకత 100 జిల్లాల్లో అనంతపురాన్ని చేర్చడాన్ని హర్షించారు. ఇది పంట ఉత్పాదకత పెంచి, కోతా తర్వాత నష్టాలు తగ్గించి, వైవిధ్యీకరణ సాధిస్తుంది. భారత్-విస్తార్ ఏఐ వేదిక రైతులకు వాతావరణ ప్రమాదాలు, ఉత్తమ పద్ధతులపై తక్షణ మార్గదర్శకత్వం అందిస్తుంది. వ్యవసాయం మార్కెట్లతో అనుసంధానం అవసరం. వాణిజ్య ఒప్పందాలు, ఎగుమతి సామర్థ్యం యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందాలను ప్రశంసించారు. పండ్లు, కూరగాయలు, మసాలాలు, సముద్ర ఉత్పత్తులు, ప్రాసెస్ ఆహారాలకు మెరుగైన మార్కెట్లు లభిస్తాయి. అనంతపురం ఉద్యానవన ఎగుమతి కేంద్రంగా ఎదగగలదు. ఆహార ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాలకు మద్దతు, పాడయ్యే ఉత్పత్తుల రవాణాకు ఉద్యానవన ఎయిర్‌స్ట్రిప్ తక్షణ కార్యాచరణ కోరారు. ఉపాధి, టెక్స్టైల్ పార్కులు ఆర్థిక వృద్ధి ఉపాధిగా మారాలి రాయదుర్గం, పామిడిలో వస్త్ర పరిశ్రమ వారసత్వం ఉందనీ పరిశ్రమల పతనం ఉపాధి నష్టాలు, వలసలకు దారితీసిందన్నారు. గుంతకల్లు లోని ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ (1,500o ఉద్యోగాలు) మూతపడింది. కేంద్రం ప్రభుత్వం మెగా టెక్స్టైల్ పార్కుల అభివృద్ధిపై దృష్టి సాధించడం సమయోచితం కావున గుంతకల్ స్పిన్నింగ్ మిల్ స్థలంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. సాంస్కృతిక వారసత్వం, పర్యాటకం అభివృద్ధి సాంస్కృతిక పరిరక్షణతో సమానంగా సాగాలన్నారు. 15 పురావస్తు ప్రదేశాల అభివృద్ధిని స్వాగతించి, గుత్తి కోటను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీని చారిత్రక, పర్యాటక సామర్థ్యంతో ప్రధాన కేంద్రంగా మార్చవచ్చు అన్నారు. ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ అవకాశాలు ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ కేటాయింపుల పెంపును స్వావలంబన దిశగా అభినందించారు. శ్రీ సిటీ, హిందూపూర్, కొప్పర్తిలో అవకాశాలు దిగుమతి ఆధారం తగ్గి, నాణ్య ఉపాధి ఏర్పడుతుంది. తయారీ బలోపేతానికి లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ వేగవంతం చేయాలని కోరారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఒ పోలవరం ప్రాజెక్టుల్లో గతం, ఇప్పుడు గత ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అనుమతులు లేకుండా, కేంద్రాన్ని సంప్రదించకుండా, ఉభయ సభల్లో చర్చించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టులపై అత్యంత శ్రద్ధ చూపుతూ, హంద్రీ నీవా ప్రాజెక్టు100 రోజుల్లో ?1600 కోట్లు ఖర్చు చేసి లైనింగ్, వెడల్పు పూర్తి చేసి నీటి విడుదల చేశారన్నారు. అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాల్లో 745 కి.మీ. ప్రయాణం చేసే ప్రాణదాయక నీరు, హంద్రీనీవా ప్రాజెక్టు లకు ఇచ్చిన 40 టీఎంసీ ల నీటి సరఫరా ను 60 టీఎంసీ లకు పెంచాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ జీవనాడిని యుద్ధప్రాతిపదికపై పూర్తి చేస్తున్నారు. అనంతపురంలో మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అభివృద్ధి చేయాలనీ అనంతపురంలో తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి లాజిస్టిక్స్ ఖర్చుల తగ్గింపు కీలకం అని అన్నారు. అందుకే అనంతపురంలో మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది పోటీ సామర్థ్యాన్ని పెంచి, పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. సంపూర్ణ మద్దతు, వికసిత్ భారత్ కేంద్ర బడ్జెట్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నినాదాలకు కాకుండా సంస్కరణలకు, ప్రజాప్రియతకు కాకుండా ప్రజలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం సాగుతోందన్నారు. కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో అనంతపురం వికసిత్ భారత్ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## ప్రపంచ యునాని దినోత్సవం







ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని నాలుగవ రోడ్డు పార్క్ ప్రక్కనున్న ప్రభుత్వ యునాని ఆసుపత్రి యందు ఫిబ్రవరి 11 వ తారీకు ప్రపంచ యునాని దినోత్సవాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. యునాని పితామహుడు హకీమ్ అజ్మల్ ఖాన్ 158వ జయంతి ని పురస్కరించుకొని బుధవారం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అనంతపురం నగరంలో ప్రభుత్వ యునాని వైద్యశాల 1987లో స్థాపించబడినది. ఈ వైద్యశాల ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తారీఖు యునాని దినోత్సవం డాక్టర్ రఫీక్ వైద్యాధికారి ఆధ్వర్యంలో పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి, యునాని వైద్యం గురించి ప్రజలకు తెలిసే విధంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా సీనియర్ హోమియో వైద్యాధికారి డాక్టర్ లాలే నాయక్ మాట్లాడుతూ యునాని వైద్యం అగ్ని, నీరు, భూమి, గాలి, అనే నాలుగు మూలికల ఉనికిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ మూలికలు జీవితంలోని అన్ని అంశాలలో శరీరంలో ఉంటాయన్నారు. యునాని మందులు సాధారణంగా ప్రకృతి సిద్ధమైన మూలికల నుండి తయారు చేయబడతాయన్నారు. కాబట్టి విష రహితంగా ఉంటాయని అన్నారు. ఈ చికిత్స విధానం భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందిందని దీనిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు కూడా ఇచ్చిందన్నారు. విచ్చేసి ప్రసంగించారు. యునాని వైద్యాధికారి రఫిక్ మాట్లాడుతూ 1920 వ దశకంలో భారతీయ వైద్యుడు హకీమ్ అజ్మల్ ఖాన్ యునాని వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. పురాతన వైద్యులచే అద్భుత నివారణను ప్రభావితం చేసేందుకు వివిధ సహస సిద్ధమైనవిగా చెప్పవచ్చునున్నారు. ఈ ద్రవాల మధ్య సమతుల్యత లోపించినప్పుడు వ్యాధులు వస్తాయని యునాని సిద్ధాంతం చెబుతుంది అన్నారు. ఈ వైద్యం కేవలం వ్యాధిని నయం చేయడమే కాకుండా మనిషి మొత్తం ఆరోగ్యం, శారీరకం, మానసిక శ్రేయస్సుపై దృష్టి సారి సారిస్తుందనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రజా భూమి ప్రతినిధి డి రాజా హొన్నూర్, బిజెపి సీనియర్ నాయకులు రఫీ, అక్కంపల్లి నబి, రిటైర్డ్ లైబ్రేరియన్ సంధాని, మసూద్ సాబ్, వాహబ్ సాబ్, టి భాష, వైద్య సిబ్బంది కాంపౌండర్ శివశంకరమ్మ, శ్రీనివాసులు, విశ్రాంతి కాంపౌండర్ శివశంకర్, రమణ, ఏసు తదితరులు పాల్గొన్నారు

## హిందూపురం నుండి మంగళగిరికి సైకిల్ యాత్ర

### -లేపాక్షి నందికి రక్షణ ఏర్పాటు...

### -సామాజిక సమస్యలపై మంజునాథ్ యాత్ర



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నుండి మంగళగిరి వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు పట్టణానికి చెందిన మంజునాథ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మంజునాథ్ విలేకరులతో మాట్లాడుతూ, హిందూపురం నుండి మంగళగిరి, అమరావతి కుటమి పార్టీ కార్యాలయం వరకు 700 కి.మీ. మేర సైకిల్ యాత్రను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. లేపాక్షి నంది విగ్రహానికి బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ రక్షణ కవచం ఏర్పాటు చేయాలని, 18 ఏళ్లలోపు విద్యార్థులకు సోషలిస్టు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, విద్యా విధానంలో జర్నలిజాన్ని పరిచయం చేయాలని కోరుతూ ఈ సైకిల్ యాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా తాను ఏం.ఏ. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని, ఆ ధ్రువీకరణ పత్రాన్ని తమ నాయకులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకొనేందుకు ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. దీనికి తోడు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి సైకిల్ యాత్ర ను గిన్నిస్ బుక్ లో నమోదు చేసుకునే విధంగా చేపట్టినట్లు మంజునాథ వివరించారు. త్వరలోనే యాత్రకు సంబంధించి పూర్తిస్థాయి కార్యాచరణ వివరించనున్నట్లు తెలిపారు.

## నైపుణ్యత పెంపొందించుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పోటీ ప్రపంచంలో మార్కెట్ కు అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని సప్తగిరి ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సప్తగిరి ఎంబీఏ కళాశాలలో మార్కెటింగ్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ మార్కెటింగ్ ఫెస్ట్ ను ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మార్కెటింగ్ రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. వినియోగదారులకు తక్కువ మొత్తంలో మెరుగైన, నాణ్యమైన వస్తువులను అందించడం ద్వారా ఆ మార్కెట్ అభిమానాన్ని చూసుకుంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆ దిశగా ఎంబీఏ విద్యార్థులు తమ నూతన ఆవిష్కరణలను చేయాలన్నారు. ఇలాంటి ఫెస్ట్ నిర్వహించడం వల్ల ఎంబీఏ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. వివిధ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు 10 స్టాళ్లను ఏర్పాటు చేశారు. వివిధ కళాశాల విద్యార్థులు ఆయా స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, కళాశాలల పరిపాలన అధికారి గంగిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, ఎంబీఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శివ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలి



**అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ భావన**

ప్రజాభూమి, సిద్దవటం:

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్దవటం మండలం లోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి కోనకు ఈనెల 13 నుండి 16 తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు నిత్య పూజ కోనలో బుధవారం ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భక్తుల కోసం పంచలింగాల గుడి వద్ద మరియు సన్నిధానంలో 2 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పి కొత్తపల్లి వైద్య సిబ్బందికి సూచించారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని, పంచలింగాల గుడి వద్ద చిన్న చిన్న దుకాణదారులు భక్తులకు ఇబ్బంది లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు పంచలింగాల గుడి వద్ద నుండి సన్నిధానం వరకు రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సన్నిధానంలో తోపులాటలు జరగకుండా ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని పంచలింగాల గుడి వద్ద భక్తులు వెళ్లే కాలినడకన మార్గంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని క్యూ లైన్ లో ఉన్న భక్తులకు శీతల పానీయాలు మజ్జిగ అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ ఏ ఎస్ పి, మనోజ్ రామ్, నాథ్ హెగ్డే, సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద, విద్యుత్ ఏడి, సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి డి ఈ షేక్ షావలి, మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, ఫారెస్ట్ రేంజర్ కళావతి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు, ఎస్సై హారిక ఇంచార్జ్ ఈవో శ్రీధర్, డిఆర్ఓ ఓబులేసు ఆర్ ఐ ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్, ఏపీవో నరసింహులు, ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ తదితర మండల అధికారులు ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు భద్రత ఏర్పాట్లు పరిశీలించిన పలువురు అధికారులు





ప్రజాభూమి, సిద్దవటం:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్టిలో ఉంచుకుని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య కోనలో వెలసిన శివయ్య దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం 40 స్పెషల్ బస్సులు నడపనున్నట్లు కడప ఆర్టీసీ డిఎం కన్యాకుమారి తెలిపారు మండలంలోని వంతాటిపల్లి గ్రామ సమీపంలోని ఆశ్రమం వద్ద బుధవారం ఆమె మాట్లాడుతూ శని,ఆది,సోమ 3రోజులపాటు బస్సులు ఏర్పాటు చేశామని కడప ఆర్టిసి బస్టాండ్ నుండి బయలుదేరి సిద్ధవటం గ్రామ శివారులోని షాది ఖానా వద్ద ఆర్టిసి కంట్రోల్ పాయింట్ వద్దకు చేరుకుంటాయని భక్తులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ మల్లికార్జున, ఆర్టీసీ యూనియన్ ఎంప్లాయ్ బాల వెంకటేశు పాల్గొన్నారు. అనంతరం కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ షెల్కే నచికేత్ విశ్వనాథ్, 15వ తేదీన జరిగే మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను రాజంపేట ఏ.యస్.పి రామ్ నాథ్ మనోజ్ హెగ్డే తో కలిసి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ప్లేస్, కోనలో స్వామి దగ్గరికి భక్తులు వెళ్లే మార్గములో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఏం చెయ్యాలి తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తగు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ నిత్యపూజ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ పూజారులు యస్.పి గారిని శాలువాతో సత్కరించి, దేవాలయ విశిష్టతను వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని యస్.పి అధికారులను ఆదేశించినారు. రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీ సుధాకర్, కడప స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు సదాశివయ్య, ఈదుర్ బాషా, ఒంటిమిట్ట సీఐ, నందలూరు ఎస్సై సిద్ధవటం ఎస్సైలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లింగాల తహశీల్దార్ గా రామచంద్రుడు



ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

లింగాల మండల తహశీల్దార్ గా రామచంద్రుడు ను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. తొండూరు మండల తహశీల్దార్ గా పనిచేస్తున్న రామచంద్రుడు ప్రస్తుత బదిలీల్లో లింగాల తహశీ ల్దార్ గా నియమితులయ్యారు. బుధవారం ఉదయం లింగాల తహశీల్దార్ కార్యాలయంలో రామచంద్రడు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భం గా తహశీల్దార్ రామచంద్రుడు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# శ్రీశైలంలో శివ భక్తులపై దాడి ప్రభుత్వ వైఫల్యమే!

**- పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల టౌన్

శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో ఇరుముడి తీసుకొని దైవ దర్శనానికి వెళ్లిన శివ భక్తులపై పోలీసులు దాడి చేయడం ముమ్మాటికి ప్రభుత్వం వైఫల్యం అని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ తిరుపతి పుణ్యక్షేత్రంలో లడ్డు కల్తీ విషయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్పిదం చేసి శిక్షణ అనుభవిస్తున్నారని, ప్రస్తుతం శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో శివ భక్తులపై దాడి చేయించి న ప్రభుత్వం కూడా ఆ ఫలితాన్ని తప్పకుండా అనుభవిస్తుందన్నారు. శివరాత్రి పర్వదినం వస్తున్న సందర్భంలో స్వామివారిని దర్శించుకోవా లని తండోపతండాలుగా భక్తులు వెళుతుంటారని అలాంటి సమయంలో ప్రతి ఒక్కరికి కూడా రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసులపై ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వంలో భాగమైన పోలీసు లు ఇలా భక్తులపై దాడి చేయడం సమంజసం కాదన్నారు . శివ భక్తులు మండల కాలం దీక్ష చేసి భగవంతుని దర్శనానికి వెళ్తే వారిపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. పుణ్యక్షేత్రాలలో ఇలాంటి దాడులు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ తరఫున తప్పకుండా పోరాటం చేస్తామన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం శివ భక్తులకు క్షమా పణలు చెప్పడంతో పాటు శ్రీశైల పుణ్యక్షేత్రంలో శివ స్వాములకు దైవదర్శనాన్ని సులభతరం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశ సేవలో దీనదయాల్ ఉపాధ్యాయ పాత్ర విశిష్టం

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



ప్రజాభూమి, వేంపల్లె

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశ సేవలో విశిష్ట పాత్ర పోషించారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, 'ఏకాత్మ మానవతావాదం', 'అంత్యోదయ' వంటి సిద్ధాంతాల ద్వారా ఉపాధ్యాయ సమాజానికి మార్గదర్శకత్వం వహించారని తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు చేరేలా పాలన సాగించడమే అంత్యోదయ లక్ష్యమని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముద్ది శివకృష్ణ, సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లు నిలుపుదల కోసంకేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపి

**రైల్వే శాఖమంత్రికి వినతి పత్రం అందజేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల

ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి బుధవారం కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కడప జిల్లాలోని కమలా పురంలో చెన్నై ముంబై,మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల కోసం, మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు కొండాపురం , యర్రగుంట్ల లో నిలుపుదల కోసం , జిల్లాలోని రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ మీ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగిందన్నారు.

# పన్ను చెల్లించలేదని గోవింద రాజా టెక్స్టైల్స్ కు నోటీసులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీకి రావలసిన బకాయి చెల్లించకపోవడంతో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ గోవిందరాజ్ టెక్స్టైల్స్ కు నోటీసు లు అందజేశారు.2025-2026 ఆర్థిక సంవతస్స రం నకు పులివెందుల పురపాలక సంఘం లో వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లకు గాను మున్సిప ల్ ఇంచార్జి కమిషనర్ ముని కుమార్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు.ఇందులో భాగంగా స్థానిక గోవింద రాజా టెక్స్టైల్స్ వారు మున్సిపాలిటీకి దాదాపు 73 లక్షలు బాకీ ఉన్న కారణంగా వారికి తన సిబ్బందితో కలిసి స్పెషల్ నోటీస్ ఇచ్చి గడువు లోపల చల్లించనచో చట్టరీత్యా చర్యలు చేపడతా మని వారికి తెలియజేశారు.ప్రజలు కూడా మున్సి పాలిటీకి చెల్లించ వలసిన పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రామదాసు బడి 'కరస్పాండెంట్ 'సుబ్బమ్మ ఇకలేరు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: పేద విద్యార్థులకు అక్షర జ్ఞానాన్ని అందిస్తూ, ఈ ప్రాంతంలో విద్యా విప్లవానికి ప్రతీకగా నిలిచిన 'రామదాసు బడి' (ఎవియస్ ఓ ఁ జి హైస్కూల్) కరస్పాండెంట్ అవారు సుబ్బమ్మ (80) బుధవారం సాయంత్రం పరమపదించారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరంలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల పరిధిలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో ఈ స్కూలు ముందంజలో వుంది. పాఠశాల అభివృద్ధి కి సుబ్బమ్మ కృషి అనన్యసామాన్యం. రామదాసు బడి అంటే ఈ ప్రాంతంలో ఒక నమ్మకం. ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ పాఠశాలకే దక్కుతుంది. కేవలం చదువు మాత్రమే కాకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుండేవారు. సుబ్బమ్మ మరణవార్త తెలియగానే పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె మృతి విద్యా రంగానికి తీరని లోటని పలువురు విచారం వ్యక్తం చేశారు. విద్యాసంస్థ అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కొత్తమాధవరంలోని ఆమె నివాసం వద్ద ఉపాధ్యాయులు, గ్రామస్థులు నివాళులర్పించారు.

# అసెంబ్లీ ప్రత్యక్ష వీక్షణకు నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు

**- పాఠశాల చైర్మన్ కొట్టె నారాయణ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ శాసనసభ (అసెంబ్లీ) సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం వేంపల్లె నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు లభించింది. ప్రభుత్వ ఆహ్వానం మేరకు కడప జిల్లాలో నుంచి ఎంపికైన ఏకైక పాఠశాలగా ఈ విద్యాసంస్థ నిలిచింది. ఎంపికైన విద్యార్థులు గురువారం అమరావతిలోని శాసనసభ భవనాన్ని సందర్శించి సభా కార్యక్రమాలను వీక్షించనున్నారు. చట్టాల రూపకల్పన, సభ్యుల చర్చలు, ప్రజాస్వామ్య విధానాలపై అవగాహన పొందనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొట్టె నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో పోరస్ఫూర్తి, నాయకత్వ లక్షణాల పెంపుకు ఇటువంటి అవకాశాలు దోహదపడతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించింది




# ఈనెల 17 వ తేదీ లోపు ఇంటి పన్ను చెల్లించాలి



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

ఈ నెల 17 వ తేదీ లోపు ఇంటి పన్ను, నీటి పన్ను లు చెల్లించాలని లక్కిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ 17వ తేదీ తర్వాత ఎవరైనా ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తే వారు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించడానికి ఈ నెల 17 చివరి తేదీ. కాబట్టి ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి సకాలంలో ఇంటి పన్ను, నీటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని కొన్ని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుం దని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 33 కె వి లైన్స్ మరమ్మతు కార్యక్ర మం వున్నందున 33/11 కె వి నల్లపురెడ్డిపల్లి ,ఈ కొత్తపల్లి , సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు గురు వారం మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సప్లై లో అంతరాయం కలుగనుంద ని, కావున దయచేసి ప్రజలు,రైతులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు

# రేపు లయోలా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజాభూమి,పులివెందుల

నిరుద్యోగ యువతీ యువకులకు రేపు లయోలా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న ట్లు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి విజయ్ వినీల్ తెలిపారు. శుక్రవారం స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ ఎస్ డిసి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ జాబ్ మేళా లో 15 రకాల లోకల్ నాన్ లోకల్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది అని, నియోజక వర్గంలోనీ నిరుద్యోగ యువతి యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పూర్తి వివరాలకు 9640015507 నెంబర్ ను సంప్రదించాలని అయన కోరారు.

# డ్వాక్రా మహిళలను లక్షాధికారులుగా చేసేందుకు కృషి చేయాలి



ప్రజాభూమి,పులివెందుల

ప్రతి డ్వాక్రా మహిళను లక్షాధికారు లుగా చేసేందు కు ప్రతి యానిమేటరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనం లో మెప్మా ఆదరణలో యానిమేటర్లకు సమావేశా న్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన వరప్రసాద్ మాట్లాడుతూ పట్టణం లోని పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి మహిళను లక్షాధికారి ని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డ్వాక్రా రుణాలు ఇప్పించడంతో పాటు సకాలంలో రుణా లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణాలు ఇప్పిచ్చేటప్పుడు యానిమేటర్లు కమిషన్లు తీసుకోకూడదు అన్నారు. కొంతకాలంగా యానిమేటర్ల పై ఎన్నో ఫిర్యాదులు అందాయని, డ్వాక్రా మహిళలను పీడించి డబ్బులు రాబడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించా రు. అలాగే ఎస్ఎల్ఎఫ్ రుణాలను అందజేసి ప్రతి డాక్రా మహిళ ఆర్థిక అభివృద్ధి పొందేలా కృషి చేయాల్సిన బాధ్యత యానిమేటర్లదే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దవటం కోటను పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్దవటం:

700 ఏళ్ల చరిత్ర కలిగిన సిద్దవటం కోట ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతోం దని, దీనిని సంరక్షించి పర్యాటక రంగంలో ముందంజలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. 2026 సిద్ధవటం కోట ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. పెన్నా నది తీరాన 30 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ కోటలో గజలక్ష్మి శిల్పాలు,17చదరపు బురుజులు మరియు అద్భుతమైన దేవాలయాలు ఉన్నాయి. వీటిని ఆధునీకరించి సౌకర్యాలు కల్పిస్తే విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించవచ్చని మండల ప్రజలు భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం 2026 నాటికి రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల అభివృద్ధిపై దృష్టి సారించాలని, ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలోని కోటలను పర్యాటక సర్క్యూట్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కోట కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉంది. అయినప్పటికీ, సరైన నిర్వహణ లేక కోట గోడలు, శిల్పాలు దెబ్బతింటున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులు కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దక్షిణ కాశీకి ముఖద్వారంగా పిలువబడే సిద్ధవటం కోటను అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వం అయినా కోటను అభివృద్ధి చేసి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి పర్యాటక కేంద్రంగా చేయాలని మండల ప్రజలు కోరు తున్నారు.

# ముగిసిన భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞం



ప్రజాభూమి, పులివెందుల టౌన్

లింగాల మండలం వెలిదండ్ల రామాలయం లో చివరి రోజు కొనసాగుతున్న భాగవత సప్తహ శ్రవణ యజ్ఞ పఠనం గత 7 రోజులుగా నిర్వ హిస్తున్న భాగవత పఠనం బుదవారం విజయవంతంగా ముగిసింది. దంతలపల్లి భాగవత భక్త సమాజం నిర్వ హణలో దాతల సహకారం లతో కొనసాగింది. ఆలయం చుట్టూ మహిళలచే కలశ ప్రదర్శనం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు అనంతరం భాగవత పండితులకు ఘన సన్మానం చేపట్టారు. దంతల పల్లి సమాజం అధ్యక్షులు కర్ణ రామకంచిరెడ్డి, కార్యవర్గ సభ్యులు 7 రోజులపాటు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంటలు అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నుండి నల్లపురెడ్డి పల్లె కు వెళ్లే రహదారిలో ట్రాన్స్ఫారం నుండి స్పార్క్ రావడంతో అందులోని నిప్పురవ్వలు తోటగట్టులో పడడంతో అక్కడ మంటలు చెలరేగాయి. అటుగా వెళ్లే ప్రజలు ఫైర్ అధికారులకు సమాచారాన్ని అందజే శారు. ఫైర్ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఎగిసిపడుతన్న మంటలను అదుపు చేశారు. దీంతో చుట్టుపక్కల ఉన్న తోటల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే మొత్తం తోటలు కాలిపోయే పరిస్థితి నెలకొనేదని వారంటున్నారు.

# ఎస్ వి పురంలో 5 స్టార్ రిసార్ట్ ప్రాజెక్టుకు స్థలం అప్పగింత

### - తిరుపతి జిల్లాలో పర్యాటకానికి మరో అడుగు - జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్

ప్రజభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్.వి.పురం గ్రామ పరిధిలో పర్యాటక రంగ అభివృద్ధికి మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబడింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యాటక ప్రోత్సాహక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం నేపథ్యంలో ఒడిశాకు చెందిన ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 12.70 ఎకరాల్లో 5 స్టార్ డీలక్స్ రిసార్ట్ నిర్మాణం చేపడుతున్నారు. సుమారు రూ.150 నుండి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రిసార్ట్‌లో డీలక్స్ గదులు, సూట్స్, కాటేజీలు, విల్లాలు కలిపి మొత్తం 149 గదులు ఏర్పాటు చేయనున్నారు. ఆల్‌డే డైనింగ్, స్పెషాలిటీ రెస్టారెంట్లు, బ్యాంక్వెట్- కాన్ఫరెన్స్ హాళ్లు, స్పా , వెల్‌నెస్ సదుపాయాలు, ఇండోర్ మరియు అవుట్‌డోర్ వినోద కార్యకలాపాలు వంటి ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 250 మందికి, పరోక్షంగా సుమారు 100 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. బుధవారం ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా. ఆర్. రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి ఎం. జనార్దన్ రెడ్డి మరియు ఎం ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ అధీకృత ప్రతినిధి శ్రీ ప్రదీప్త కుమార్ మొహపాత్ర స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూసరిహద్దులను నిర్ధారించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్ సమక్షంలో భూమి స్వాధీనం అప్పగింతకు సంబంధించిన ప్రక్రియలు పూర్తి చేసి హ్యాండోవర్ ధృవీకరణ పత్రంపై సంతకాలు నిర్వహించారు. ఆ ధృవీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంస్థ ప్రతినిధికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్, మాట్లాడుతూ తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక వసతులు అవసరమని, ఇలాంటి ప్రాజెక్టులు దేశీయ, విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షి స్తాయని తెలిపారు. ఈ రిసార్ట్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని అనుమతులు సమన్వయంతో అందించి ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రదీప్త కుమార్ మొహపాత్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక విధానాలు మరియు పెట్టుబడులకు అనుకూల వాతావరణం తమ సంస్థను ఆకర్షించాయని తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత తిరుపతిలో ఈ ప్రాజెక్టును చేపట్టామని, రెండు సంవత్సరాల్లో రిసార్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు. ప్రాజెక్టు అమలుకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా. ఆర్. రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక,సాంస్కృతిక శాఖ అధికారి ఎం. జనార్దన్ రెడ్డి, ఎం ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ ప్రతినిధులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# టీషర్ట్స్ మెడిసిన్స్ వితరణ

### దేవస్థానం ఆలయ ఈవో బాబిరెడ్డి సమక్షంలో దాతలు టీ షర్టు మెడిసిన్సు వితరణ

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవస్థానంకు సుమారు 5 లక్షల రూపాయలు విలువ అయిన మెడిసిన్స్, టీ షర్ట్ లను సాగర్ సిమెంట్ యాజమాన్యం తరఫున నాయుడుపేటకు చెందిన రాఘవేంద్రడీలర్స్ అధినేత రమేష్, సురేష్ అందజేశారు.

ఆలయ ఈవో సమక్షంలో దాతలు టీ షర్ట్ ల మెడిసిన్స్ను దేవస్థానం అధికారులకు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి సేవలో తరించే శ్రీపాద కూలీలకు, నిరంతర సేవకుల కోసం 300 టీషర్టు పంచే లను, మహాశివరాత్రికి విచ్చేసి భక్తుల కోసం అవసరమైన వివిధ రకాల మందులను సాగర్ సిమెంట్ ఎం.డి, ఆనంద్ రెడ్డి,జె,ఎం.డి, శ్రీకాంత్ రెడ్డి అధినేతల తరఫున నాయుడుపేటకు చెందిన డీలర్స్ రమేష్, సురేష్ లు అందజేశారు. ఆలయం లోని ఈఓ కార్యాలయం వద్ద టీ షర్టు ,మందులను ఈవో బాపిరెడ్డి సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీపాద కూలీలకు టీ షర్టు పంచలు భక్తులకు అవసరమైన మెడిసిన్స్ ను డీలర్స్ రమేష్ సురేష్ యాజమాన్యం నుంచి అందజేస్తున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు తమ వంతు సహాయంగా ముందుకు వస్తున్న దాతలు రమేష్ సురేష్ లను ఆలయ ఈవో బాపిరెడ్డి అభినందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర నాయుడు, వెంకటేశ్వరరావు, సురేంద్రనాథ్, సుబ్రమణి,టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య మాల ధరించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు ఆకర్ష రెడ్డి

### శివ దీక్ష మాల ధరించిన వైఎస్ఆర్సిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుభ సందర్భంగా ఈ రోజు ఉదయం స్వామి వారి శివమాలతో దీక్ష ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు



తారక శ్రీనివాసులు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులతో పాటు శివ దీక్షమాల వేసిన బుల్లెట్ జై శ్యామ్ రాయల్,కోవి చంద్రయ్య నాయుడు,, ఆర్కాట్ ముత్తు,శ్రీరాములు గౌడ్,నారాయణ,గంగాధరం, కుమార్,యోగ,అమర్,బలరాం, మనీ,జీవీకే రెడ్డి,దినేష్,సతీష్,సురేష్,మాస్ సురేష్, సాయి, సుధీర్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పారాయణం అద్భుతంగా అర్థాలతో వివరించిన చిన్నారి ప్రవాసిని

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీ కాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా, ధూర్జటి కళా ప్రాంగనంలో ప్రత్యేక భగవద్గీత మరియు శివ రుద్ర పారాయణం



కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో, శ్రీకాళహస్తికీ చెందిన చిన్నారి ఏం. ప్రవాసిని భగవద్గీతలోని శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను ఆంగ్లంలో అందంగా వివరించారు, ఇది ప్రేక్షకులను ప్రసన్నముగా మరియు భక్తితో ఆకట్టుకుంది.కార్యక్రమం తర్వాత, ఆలయ అధికారుల తరపున శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు సభ్యుడు దండు రాఘవయ్య ఆ చిన్నారికి బహుమతి, జ్ఞాపిక, సర్టిఫికెట్ ప్రసాదాన్ని అందజేశారు.ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేడే శ్రీనివాసమంగాపురంకు ఆధ్యాత్మిక మహా పాదయాత్ర...

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం వరకు గురువారం గరుడ సేవను పురస్కరించుకుని ఆధ్యాత్మిక మహా పాదయాత్రను నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి ఏటా గరుడోత్సవం రోజున శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా తుమ్మలగుంట నుంచి శ్రీనివాస మంగాపురం వరకు రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ , టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు భక్తాదులు అందరితో కలసి కాలినడకన సారె సమర్పణ చేస్తారు. ఆ ఆధ్యాత్మిక మహా పాదయాత్ర లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొంటారు. కావున శ్రీవారి భక్తులు, చంద్రగిరి నియోజక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక మహా పాద యాత్ర లో పాల్గొనాలని మనవి.



# కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీ కళ్యాణ వెంకన్న..!



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



శ్రీనివాసమంగపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు శ్రీ రాజమన్నార్ అలంకారంలో దర్శమిచ్చారు. శ్రీవారు చిలుకతో కూడిన దండం, ఆవు దూడ, లక్ష్మీ హారము, మకర కంఠి, స్వర్ణ యజ్ఞోపవీతం, కల్కితురాయి, సూర్యచంద్రులతో కూడిన కిరీటం, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు గజలక్ష్మి, మామిడి పిందుల హారం, కమల, లంబ హస్తలతో భక్తులను కటాక్షించారు.ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.కల్పవృక్ష వాహనం -- ఐహిక ఫల ప్రాప్తి :క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు.కాగా సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సర్వభూపాలవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టార్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ చేతుల మీదగా సమ్మె కరపత్రాల విడుదల

### శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ. జనమాల గురవయ్య

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక, పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న వీధి వ్యాపారుల మహా సమ్మెకు సంబంధించి శ్రీకాళహస్తి పట్టణంలో కరపత్రాలను సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీధి వ్యాపారులపై జరుగుతున్న అన్యాయ జరిమానాలు, బలవంతపు తొలగింపులు, వేధింపులు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారుల జీవనోపాధిని హరిస్తే సహించబోమని, హక్కుల కోసం ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. "మన హక్కులు కాపాడుకోలేకపోతే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అందుకే ఫిబ్రవరి 12న వ్యాపార బంద్ చేసి ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. అన్ని వీధి వ్యాపారులు సమ్మెలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, వీధి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి సర్దార్ శివ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, వీధి వ్యాపారుల సంఘం నగర అధ్యక్షులు మురళి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత,సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, దయాకర్ నాయుడు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## సుబ్బులమ్మకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళి..!

ప్రజా భూమి ప్రతినిధి, పాకాల



పాకాల మండలం పెరసానిపల్లి పంచాయతీ గుండ్ల గుట్ట పల్లి గ్రామంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ ఎ.సుబ్ర మణ్యం తల్లి సుబ్బులమ్మ మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం ఆ గ్రామానికి వెళ్లి సుబ్బులమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం సుబ్రమణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో పాకాల మండలం పార్టీ నాయకులు వున్నారు.

## తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్
- తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి



ప్రజభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం తుడా సమావేశ మందిరంలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తిరుపతి పరిధిలోని చెరువుల సుందరికరణ, తుడా టవర్స్, శెట్టిపల్లి అభివృద్ధి, జిల్లాలోని మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి గురించి సమీక్షించించారు. జిల్లా కలెక్టర్ మట్లాడుతూ గౌ, రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుపతి పట్టణం లో గల 20 చెరువుల అభివృద్ధి చేసి సుందరికరణ చేయాలని అన్నారు. అందులో పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు వరకు సమరు 5 కిమీ పైపు లైను వేసి అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి తెలిపారు. జిల్లా నందు పలు మాస్టర్ ప్లాన్ రోడ్డు లను, శెట్టిపల్లి అభివృద్ధి లో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో కి త్వరలో తుడా టవర్స్ నందు మొత్తం 12 అంతస్తులలో నిర్మాణం జరిగిందిన్నారు. కమర్షియల్ ప్లాట్లు అందులో 234 ప్లాట్లు ఉన్నాయని తెలిపారు. టవర్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ ఈ కె. రవీంద్రయ్య, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, ప్లానింగ్ అధికారులు, మరియు తుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం తో చదవాలి

ప్రజాభూమి ప్రతినిధి:



తొట్టంబేడు మండలంలో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ కి మండల విద్యా శాఖ అధికారి-2 భాస్కర్ బుధవారం సందర్శించారు.నో బ్యాగ్ డే, ఎఫ్.ఎల్.ఎన్. మరియు మధ్యాహ్నభోజన పథకం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు లక్ష్యం తో చదివి ఉన్నతంగా ఎదగాలని తగు సూచనలు ఇచ్చి విద్యార్థులందరికీ స్వీట్లు పంచారు.మండలంలో విద్యా కార్యక్రమాలను బలోపేతం చేస్తున్న ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యంని అభినందించారు. ఈ సందర్భంగా ఈ నెల పదవీ విరమణ అవుతున్న యం.ఈ.ఓ ని పాఠశాల తరపున బాలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి. ఆర్. పి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నటరాజన్ చిత్రపటానికి నివాళులర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, పాకాల



పాకాల మండలం ఇరంగారి పల్లి పంచాయతీ శ్రీనివాస నగర్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శివకుమార్ తండ్రి నటరాజన్ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆ ఇంట జరిగిన దశ దిన కర్మ క్రియలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు నటరాజన్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన వారిలో పాకాల మండలం పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.

## కైలాస కోన మహాశివరాత్రి ఉత్సవాలకు జెడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ కు ఆహ్వానం

ప్రజా భూమి ప్రజనిధి నారాయణవనం



తిరుపతి జిల్లా నారాయణవనం మండలం లోని కైలాసనాథ కోనలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం మైన శ్రీ కామాక్షంబిక సమేత కైలాసనాథ స్వామి ఆలయంలో జరుగునున్న మహాశివరాత్రి ఉత్సవాల వేడుకలకు బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ కి కైలాసనాథ కోన ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం కృష్ణా నాయక్ ఆహ్వానం పత్రం అందజేసి 15వ తేదీ ఆదివారం జరిగే మహాశివరాత్రి వేడుకలలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని కోరారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు
9
గురువారం 12 ఫిబ్రవరి 2025

# శ్రీసిటీలో డైకిన్--రెచీ ఇండియా నూతన ప్లాంట్‌కు భూమిపూజ

## 547 కోట్ల పెట్టుబడి... తొలి దశలో 500 మందికి ఉపాధి

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని శ్రీసిటీలో డైకిన్--రెచీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నూతన తయారీ పరిశ్రమ నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. జపాన్‌కు చెందిన డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు తైవాన్‌కు చెందిన రెచీ ప్రెసిషన్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సంస్థ ఏర్పాటు కానుంది. 33.10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవనున్న ఈ ప్రాజెక్ట్ మొత్తం 1,33,000 చదరపు మీటర్ల నిర్మాణ విస్తీర్ణంతో మూడు దశల్లో అభివృద్ధి చేయబడుతుంది. తొలి దశలో 547 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి 20 లక్షల రోటరీ కంప్రెసర్ల తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయనున్నారు. తుది దశలో ఉత్పత్తి సామర్థ్యం 90 లక్షల యూనిట్లకు పెరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ తొలి దశలో సుమారు 500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనుంది. భూమిపూజ కార్యక్రమంలో డైకిన్ ఇండియా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్‌జీత్ జావా, డైకిన్--రెచీ ఇండియా డైరెక్టర్ సెకిదా నయోటో తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జావా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా ఫర్ వరల్డ్' లక్ష్యానికి అనుగుణంగా డైకిన్ లోకలైజేషన్ ప్రయాణంలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సేవలందిస్తూ ఎూాజ తయారీ వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. టెక్నాలజీ బదిలీ, నైపుణ్యాభివృద్ధిఉపాధి సృష్టిపై తమ నిబద్ధతను ఈ పెట్టుబడి ప్రతిబింబిస్తుందని, గ్లోబల్ సరఫరా గొలుసులో భారతదేశాన్ని కీలక భాగస్వామిగా నిలబెడుతుందని స్పష్టం చేశారు. అన్ని విధాలుగా సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు శ్రీసిటీ యాజమాన్యానికి జావా కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ కేవలం పారిశ్రామిక కేంద్రం మాత్రమే కాకుండా నైపుణ్యాభివృద్ధి ఆవిష్కరణలు, గ్లోబల్ అనుసంధానాన్ని ప్రోత్సహించే అభివృద్ధి చెందుతున్న ఎకోసిస్టమ్ అని అభివర్ణించారు.శ్రీసిటీ వ్యవస్థాపకుడు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, ఈ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌లో సులభతర, వేగవంతమైన వ్యాపార వాతావరణం పట్ల ముఖ్యమంత్రి నిబద్ధతను చాటుతుందని అన్నారు. ఇది శ్రీసిటీని గ్లోబల్ ఇండస్ట్రియల్ హబ్‌గా మరింత బలపరుస్తుందని, స్థానిక పారిశ్రామిక సరఫరా గొలుసుకు మరింత శక్తినిస్తుందని పేర్కొన్నారు. జపాన్ ఖచ్చితత్వం, తైవాన్ నైపుణ్యం, భారతీయ వ్యాపారోత్సాహం సమన్వయానికి ఈ ప్రాజెక్ట్ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు

# పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి - సీఐటీయూ డిమాండ్

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్**

ప్రజభూమి ప్రతినిధి - సత్యవేడు:

సత్యవేడు మేజర్ పంచాయతీ లో పారిశుద్ధ్య కార్మికులు కు ఉద్యోగభద్రత, ఈఎస్ఐ పీఫ్, వంటి సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సత్యవేడు మేజర్ పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికుల తో కలసి అఖిల భారత సమ్మె కరపత్రాలు పంచుతూ వారి సమస్య ను అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేయవలసిన భాద్యత ప్రతి కార్మికులకు వుంది అని తెలియజేసారు. గురువారం ఉదయం గంటలకు సత్యవేడు తహసీల్దార్ ఆఫిస్ ఆవరణంకీ కార్మికులు చేరుకొని సమ్మె ను జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. సమ్మె ప్రధాన డిమాండ్స్ కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు తో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను ఆపాలి.కనీస వేతనం 30 వేలు రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్వాడీ, ఆశ,మధ్యాహ్న భోజన పథకం, ఐకేపీ, ఆర్పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ముఠా, ఆటో, బిల్డింగ్,తోపుడుబండ్లు, గిగ్ వర్కర్స్ మొదలైన అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ,



ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. రైతు పంటలకు గిట్టుబాటు ధర,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులను రద్దు చేయాలి. పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలి. 200 రోజులు పని కల్పించాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ తదితర ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలన్నారు. పై డిమాండ్ల కొరకు ఈనెల 12వ తేదీ జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండీ అరుణాచలం, గ్రీన్ అంబాసిడర్ సంఘం మండల కార్యదర్శి మునస్వామి. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిఎం తిరుమల రెడ్డి, రైతు సంఘం నాయకులు కిష్టయ్య పంచాయతీ కార్మికులు మాలద్రి, సుకుమార్, భాస్కర్, షణ్ముగం, వెంకటేష్, కల్పన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అంచనా వేసేందుకు భారత ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా?

**• ఆంధ్రప్రదేశ్లో ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర సర్కార్ తీసుకున్న చర్యలు ఏంటి**

**• పై అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం శాఖను కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు • సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం మంత్రిత్వశాఖ • భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ**

ప్రజాభూమిప్రతినిధి - నగరి
- చిత్తూరు బ్యూరో

ఖరీఫ్ ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అంచనా వేసేందుకు భారత ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా. ఆంధ్ర ప్రదేశ్లో ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర సర్కార్ తీసుకున్న చర్యలు ఏంటి.అన్న అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం శాఖను కోరినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఇందుకు కేంద్ర కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం మంత్రిత్వశాఖ సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానమివ్వడం ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం అని ప్రశంసించారు. తక్షణం స్పందించిన భారత ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. చిత్తూరు పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.ఖరీఫ్ ధాన్యాల సేకరణ పరిమాణం,వాటి విలువ.., ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యాల కోసం స్థాపించబడిన సేకరణ కేంద్రాల సంఖ్య.గిడ్డంగుల సామర్థ్యం, వినియోగంతో సహా ఖరీఫ్ ధాన్యాల కోసం సృష్టించబడిన ఉపయోగించిన నిల్వ మౌలిక సదుపాయాల వివరాలు, ఖరీఫ్ ధాన్యాల సేకరణ లో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా.అయితే, దాని వివరాలు, ఈ సవాళ్లను పరిష్కరించడానికి, ఖరీఫ్ ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యాల సేకరణకు" సంబంధించిన ముఖ్యమైన అంశాలను లోక్ సభ ముందుంచారు. దీనికి తక్షణం స్పందించిన భారత ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా



ఖరీఫ్ ధాన్యాల సేకరణ - ఇందుకు సంబంధించిన లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

**ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకృత సేకరణ డీసీపీ** రాష్ట్రాలకు అనుగుణంగా, ఆహార ధాన్యాల ముతక ధాన్యాలు.సంబంధిత సేకరణ కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాని నోడల్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎ.పి.ఎస్.ఎస్.సి.ఎల్) ద్వారా నిర్వహించబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యాల కోసం ప్రస్తుతం ఉన్న మొత్తం ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం 50.82 ఎల్ ఎం టి, ( ఎఫ్ సి ఐ 16.69 ఎల్ ఎం టి,, జెఓజె 9.35 ఎల్ఎంటి రాష్ట్ర సంస్థల 24.78 ఎల్ ఎం టి, గా ఉందని చెప్పారు. మిల్లెట్స్ సేకరణను పెంచడానికి ఆ విభాగం వివిధ విధానాలను అవలంబించిందన్నారు. మార్గదర్శకాల పునర్విమర్శ, మిల్లెట్స్ పంపిణీ కాలం/షెల్ఫ్ లైఫ్‌ను మునుపటి 3 నెలల నుండి 6-10 నెలలకు పెంచారన్నారు. తద్వారా అధిక స్థాయి సేకరణను పెంచేందుకు వీలవుతుందని తెలిపారు. ఎఫ్సీఐ ద్వారా మిల్లెట్స్ మరింత సేకరణ కోసం అంతర్రాష్ట్ర రవాణా ఏర్పాటు మిల్లెట్స్ సేకరణను ప్రోత్సహించడానికి సేకరణ దశలో పరిపాలనా ఛార్జీలను ఎం ఎస్ పి లో 1% నుండి 2%కి పెంచిందన్నారు. టి పి డి ఎస్ ఓడబ్ల్యూఎస్ లో చిన్న మిల్లెట్స్ చేరికను ప్రభుత్వం ఇటీవల రాష్ట్రాలు/ యూటీ చే మిల్లెట్స్ సేకరణ పరిధిని విస్తరించిందన్నారు. ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కంగని/కాకున్), ప్రోసో మిల్లెట్ (చీనా), కోడో మిల్లెట్ (కోడో), చిరు ధాన్యాలు (కుట్కి), బక్వీట్ (కుట్టు), అమెరాంతస్ (చౌలై) తదుపరి మూడు సంవత్సరాలకు (2023 నుండి) ఎం ఎస్ పి పథకం కింద చేర్చబడ్డిందని తనకు అందించిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర ప్రభుత్వం తెలియపరిచినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు.

## చిందేపల్లి సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ద్రాక్షాయని పార్వతి దేవి సమేత సిద్దేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి ఘనంగా ప్రారంభమవుతున్నాయి.. ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక వేద పండితులతో నవ చండీయాగం నిర్వహించబోతున్నారు.. ఈనెల 12వ తేదీ గురువారం ఉదయం ధ్వజారోహణం గణపతి పూజ గోపూజతో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 16వ తేదీ సోమవారం సాయంత్రం స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించడంతో ముగుస్తాయి.. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలలో అనేకమంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చే అవకాశం ఉంది. ప్రతిఏడాది ఈ ఆలయానికి3000 నుండి 4000 మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టు ఈఏడాది ఆలయ ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

**చిందేపల్లిలో సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం :**చిందేపల్లి సిద్దేశ్వరాలయంలో సామాన్య భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

సామాన్య భక్తులకు సేకర దర్శనం కల్పించడానికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తాగునీటి వసతి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు..

**శివరాత్రి రోజున స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం..:**ఈనెల 15వ తేదీ ఆదివారం నాడు మహాశివరాత్రి పర్వదినాన చిందేపల్లి సిద్దేశ్వరాలయంలో స్వామి అమ్మవార్లకు వైభవంగా కళ్యాణమును నిర్వహించనున్నారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు పసుపు కుంకుమ పసుపు దారంతో పాటు జాకెట్టు తీర్థప్రసాదాలను అందించనున్నారు..

## శివరాత్రి ఉత్సవాల్లో వాయులింగేశ్వరుడి ధ్వజారోహణ ఘట్టం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళహస్తి స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరిగింది. వాయు లింగేశ్వరుని గర్భాలయం ఎదురుగా ఉన్న స్వర్ణతా పద ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజారోహణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొడి వస్త్రాలను ధ్వజ స్తంభానికి అధిరోహింపజేసి సకల దేవతలకు ఆహ్వానం పలికారు. భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. వేద పండితులు ఆల ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా కలశ పూజ



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురంలోని టీటీడీ అనుబంధ ఆలయమైన శ్రీ వేదవల్లి సమేత శ్రీవేదనారాయణ స్వామి ఆలయంలో 17వ తేదీ నుంచి 22 వరకు ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జీర్ణోదరణ పనులు జరుగుతున్న గోపురాలపై ప్రతిష్టించడానికి కావలసిన 19 గోపుర కలశాలు ఆలయానికి చేరాయి. ఆ కలశాలకు ఆగమ సలహాదారు పీ.కే వరదన్ భట్టాచార్యులు వారి సలహా మేరకు బుధవారం ఉదయం కలశపూజ నిర్వహించారు. కలశపూజ అనంతరం ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య ఆధ్వర్యంలో కలశాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణ చేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## తడ జాతీయ రహదారిపై ప్రమాదం

**ఓవర్ స్పీడ్ తో అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లిన ట్రాక్టర్**

ప్రజా భూమి ప్రతినిధి తడ




తిరుపతి జిల్లా తడ మండలంలో నిప్పో ఫ్యాక్టరీ ఎదురుగా జాతీయ రహదారిపై బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై వైపు వెళ్తున్న ఓ ట్రాక్టర్ అధిక లోడుతో అతి వేగంగా ప్రయాణిస్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌పైకి ఎక్కింది. ప్రమాదం జరిగిన సమయంలో రహదారిపై ఇతర వాహనాలు తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనతో కొంతసేపు రహదారిపై వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న తడ ఎస్సై కొండప నాయుడు, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను పునరుద్ధరించి, కేసు నమోదు చేశారు.

## కుష్టు రహిత సమాజమే మన లక్ష్యం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నింద్ర కుష్టు రహిత సమాజమే మన లక్ష్యం అని జిల్లా అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఎల్ ఎటిఓ డాక్టర్ వెంకటప్రసాద్ అన్నారు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు రహిత సమాజమే లక్ష్యంగా ముందుకెళ్లాలని కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లిప్రే అనే సూక్ష్మ జీవి వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని అన్నా రు. ఎవరికైనా శరీరం పైన స్పర్శ లేనిరాగి రంగు కలిగిన పొడలు కానీ మచ్చలు కానీ ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించాలన్నారు దీనిని మొదటి దశలోనే కనుక్కున్నట్లయితే సులభంగా నయమవుతుందన్నారు అనంతరం కుష్టు రోగులకు 33మందికి ఉచితంగా బట్టలు పాదరక్షలు క్లీనింగ్ కిట్లు అందించారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సుమలత వినీషా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి ఒక నేరం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నింద్ర వెట్టి చాకిరి అనేది ఒక రకమైన బలవంతమైన శ్రమ అని అది ఒక నేరమని నింద్ర ఎస్సై మల్లికార్జున అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వెట్టి చాకిరి అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరి సాధారణంగా అప్పు చేయడం తప్పుడు వాగ్దానాలతో ప్రారంభమవుతుందన్నారు. అప్పు తీర్చడానికి ఎవరిని కూడా బలవంతంగా పనిచేయమని ఒత్తిడి చేయడం నేరమని అన్నారు .

## భూత వాహనంపై పరమశివుని దర్శనం

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి



తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసిన శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల ఏడవ తేదీ నుండి అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజైన బుధవారం ఉదయం యాగశాల పూజ, స్వామి అమ్మవార్లకు అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం యాగశాల పూజ పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి లో 5వ రోజు ఉభయ దాత చెన్నైకి చెందిన జె. జగన్నాథం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రదోష మండపంలో శ్రీ మరగదాంబిక అమ్మవారికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించి, భూత వాహనంపై ఆసీనులను చేసి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ రకాల గజమాలతో, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత పర్యవేక్షణలో స్వామి అమ్మవార్లకు రుత్వికులు ధూప దీప నైవేద్యాలు, మహా హారతులు అందించారు. చెన్నై కి చెందిన జె. జగన్నాథం కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి స్వామి అమ్మవారు మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ప్రాకారోత్సవం అనంతరం మాడవీధులలో భూత వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. గ్రామంలో మహిళలు స్వామి అమ్మవార్లకు కర్పూర నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ, దేవతామూర్తుల కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు శ్రీనివాసులు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**• కార్మికుల కోసం ప్రతి గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ • మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునభ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో పనిచేయించుకోవడమే కాకుండా వారి సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. పురపాలక సంఘంలో పారిశుద్ధ్య విభాగంతో పాటు ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆప్కాస్ కార్మికుల్లో కొంత కొంతకాలంగా వివిధ కారణాలతో 13 మంది మృతి చెందారు. వీరిలో నలుగురికి పురపాలక సంఘంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ నుంచి రావాల్సిన నిధులను ఇప్పించారు. ఈ విషయంపై ఆయా కార్మికుల కుటుంబాలతో బుధవారం సాయంత్రం కమిషనర్ తన చాంబర్ లో మాట్లాడారు. నిధులు మంజూరు సమయంలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొన్నారా, పనులు చేయడానికి కోసం ఎవరికైనా డబ్బులు ఇచ్చారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత కొంతకాలంగా పురపాలక సంఘంలో 13 మంది మృతి చెందారని, ఇందులో నలుగురు కార్మికులకు పురపాలక సంఘం నుంచి రూ. 2 లక్షలు ఎక్స్ గ్రేషియా, ఈపీఎఫ్ తోపాటు ఈఎస్ఐ భీమా నిధులు, మట్టి ఖర్చులకు పురపాలక సంఘం నుంచి రూ.15,000, ఈఎస్ఐ నుంచి ఇచ్చే రూ. 15000, మొత్తం రూ. 30 వేలు, ప్రకాష్ భార్య శైలజాకు రూ. 6,89,717, శ్రీనివాసులు భార్య మాదిగ లలితమ్మ కు రూ.5,35,835 వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వీరితో పాటు మిగిలిన 9 మంది కార్మికులకు పురపాలక సంఘం నుంచి నిధులు మంజూరు చేయాలని ఆయా శాఖలకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. వీరందరికీ త్వరలో వారి ఖాతాలో నిధులను జమ అయ్యేవిధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పట్టణ సుందరీకరణ కోసం పాటుపడుతున్నారని, వారి సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని భావించి ఇకపై ప్రతి గురువారం సాయంత్రం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్మికులు వారు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చున్నారు. దీంతోపాటు ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు ఇవ్వడంతో పాటు ప్రత్యేక లేఖను సైతం త్వరలో అందజేస్తామన్నారు. ఆ లేఖ ద్వారా అధునాతన సౌకర్యాలతో కూడిన ప్రైవేటు ఆసుపత్రుల్లో సైతం వైద్య సేవలను పొందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ గుమస్తా రాజేష్, వికె సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రతినిధి సైదులు, మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహమూర్తి, మురళి, రామాంజనేయులు, రంగనాథ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ఔషధ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి -- టిటిడి జేఈవో డా. ఎ. శరత్..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ఔషధ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీ శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఎస్వీ ఆయుర్వేద వైద్యశాలకు అవసరమైన మందుల తయారీకి కావాల్సిన ఔషధ మొక్కల పెంపకంపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న అత్యాధునిక యంత్రాల నిర్వహణ, సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన యంత్రాలకు తక్షణమే మరమ్మతులు, రోజువారీ వినియోగం, అత్యాధునిక యంత్రాల నిర్వహణకు అవసరమైన నిపుణులైన సిబ్బంది నియామకం, ఇతర సిబ్బంది తదితర అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఫార్మసీలో ముడి సరుకులను ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిల్వ ఉంచే విధంగా తగిన స్టోరేజ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మందుల తయారీ, ప్యాకింగ్, తయారీ ప్రక్రియ తదితర విభాగాలు క్రమబద్ధంగా ఉండేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మందుల తయారీ గదుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సిబ్బందికి డ్రెస్ కోడ్ అమలు చేయాలని ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, ఈఈ ప్రసాద్, శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేద్దాం ఎస్టీయు జిల్లా ఆర్ధికకార్యదర్శి యు.సుబ్రమణ్యాం




ప్రజాభూమి పోరుమామిళ్ల : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో కడప కలెక్టరేట్ దగ్గర చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టియు జిల్లాఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు రీజినల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్ష్యతన జరిగిన సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టియు చేపట్టిన దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కడప కలెక్టరేట్ దగ్గర నిర్వహించబోవు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. 12వపిఆర్సి కమిషన్ ను నియమించి,30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని,30వేలకోట్ల దీర్ఘకాలిక ఆర్థిక బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి వెంటనే బకాయిలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను ప్రకటించాలని, మెమో57 మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, సిపిఎస్,జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పెన్షన్ సౌలభ్యాలు పదవీ విరమణ చేసిన మరుసటి రోజు ఉద్యోగికి అందించాలని, కేజీబీవీ మరియు విద్యాశాఖలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. కావున రీజియన్ పరిధిలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అందరూ కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్, చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు బాలరాజు,ఆఫీస్ ఇన్చార్జి కస్తూరి శ్రీనివాసులు, మండలశాఖల ప్రధానబాధ్యులు వి.వి.నారాయణ, ప్రదీప్,జయరామిరెడ్డి, శ్రీనివాసులు,గురుప్రసాద్, పీర్ భాష, జిల్లాకమిటీ సభ్యులు రవీంద్రబాబు, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి,వెంకటసుబ్బయ్య వెంకటసుబ్బయ్య, నరసింహులు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి,గురయ్య,పిచ్చయ్య గురివిరెడ్డి,పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే సమగ్ర వ్యవసాయం విధానంపై కిసాన్ మేళ




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

పాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ ఏ ఆర్ ఎస్), తిరుపతి వారు నేడు (గురువారం) పరిశోధనా స్థానంలో "సమగ్ర వ్యవసాయ విధానం" అంశం పై "కిసాన్ మేళా" నిర్వహించటం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దక్షిణ వ్యవసాయ మండలం లోని వ్యవసాయ పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, దాదాపు 1500 మందికి పైగా రైతులు హాజరవుతారు. రైతులు మరియు శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమంలో రైతుల సమస్యలకు సలహాలు అందించడంతో పాటు వ్యవసాయ ప్రదర్శనలో దాదాపు 50 కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేసి నూతన వ్యవసాయ సాంకేతికత, చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రీకరణపై అవగాహన కల్పించటం జరుగుతుంది. రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

## మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:(తిరుపతి)

బాలాజీ కాలనీ – చెర్లోపల్లి రోడ్డు నుండి ఎస్వి యూనివర్సిటీ పక్కగా జూపార్కు రోడ్డులోకి వెళ్లేలా ఏర్పాటు చేయనున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం సాయంత్రం మునిసిపల్, తుడా, ఎస్వీయు అధికారులతో కలసి ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించారు. ఎస్వీయు మీదుగా వెళ్లేలా రూపంచిన మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండనుండడంతో ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేశామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు, విద్యార్థులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా బాలాజీ కాలనీ – చెర్లోపల్లి రోడ్డు ఫ్లైఓవర్ నుండి ఎస్వీయు, ఎన్ సి సి నగర్ పక్కగా అలిపిరి కి చేరే విధంగా రోడ్డు ఏర్పాటు చేసేలా ప్లాన్ సిద్ధం చేయనున్నామని తెలిపారు. కమిషనర్ వెంట ఎస్వీయు వి.సి.నరసింహ రావు, రిజిస్టార్ భూపతి, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి.ఈ.రమణ, డిసిపి ఖాన్, తుడా సీపీఓ దేవి కుమారి,ఏసీపి పార్వతి ప్రియ, సర్వేయర్ కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## 12న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### - ఏఐటీయూసీ అధ్యక్షులు రామాంజనేయులు



ప్రజాభూమి, వేంపల్లె

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఏఐటీయూసీ పులివెందుల నియోజకవర్గ ఏరియా అధ్యక్షులు రామాంజనేయులు, ఏరియా కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం లు ఆరోపించారు. ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ పులివెందుల అధ్యక్షుడు రామాంజనేయులు, ఏరియా కార్యదర్శి బ్రహ్మం కొత్తకాల్వ లు మాట్లాడుతూ, పోరాటాల ద్వారా సాధించిన కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందన్నారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సంఘం ఏర్పాటు హక్కులపై ప్రభావం పడేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ కోశాధికారి మల్లేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం వేంపల్లి మండల కార్యదర్శి బాలాజీ, తదితర సంఘాల నాయకులు నాగేశ్వరరావు, చలపతి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్నిపరిశీలించిన టిటిడి జేఈవో డా. ఎ. శరత్..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి) తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్ని టిటిడి జేఈవో (వైద్యం ఒ విద్య) డా. ఎ. శరత్ పరిశీలించారు. టిటిడి సాంకేతిక సలహాదారు ఆర్. కొండల రావుతో కలిసి నిర్మాణంలోని భవనాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేఈవో డా. శరత్ మాట్లాడుతూ,



చిల్డ్రన్స్ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్ధిష్ట సమయాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగు తుండడంపై ఆయన సంబంధించిన అధికారులను ప్రశ్నించారు. టిటిడి ఇంజనీరింగ్ టెక్నికల్ అడ్వైజర్ సూచనల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు చుట్టూ పచ్చదనం, ఆసుపత్రి లోపల ధైవభక్తి, మనోధైర్యం నింపేలా దేవాతామూర్తుల ఫోటోలను, నిత్యం పర్యవేక్షించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి భవనానికి అవసరమైన ఎలక్ట్రికల్ తదితర మౌళిక సదుపాయాల పరికరాల ఎంపికలో మరింత నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని కోరారు. నూతన భవనానికి సంబంధించి జరుగుతున్న పనులపై ఆసుపత్రి ముందు శాఖల వ్షరీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను పరిశీలించిన జిల్లా పౌరసరఫరాల అధికారి శేషాచల రాజు..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం పరిధిలోని పలు రేషన్ దుకాణాలను పరిశీలించిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు. గత 2 రోజుల క్రితం తిరువతి జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం రవాణా పై వార్తలు వస్తున్న తరుణంలో మండలంలోని షాపులు తనిఖీ చేసి, నిర్ణీత సమయాలలో రేషన్ పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులు అడిగి తెలుసుకున్న డీఎస్ఓ. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారి సి.ఎస్.డి.టి సురేంద్ర, డీలర్లు పాల్గొన్నారు.

## బిసి వర్గాల ఆత్మీయ సోదరుడు - మిన్నల రవి అన్న



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

గత వైసిపి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్,బిసి వర్గాల ఆత్మీయ సోదరుడు మిన్నల్ రవి అన్నకు తెలుగు తమ్ముళ్ళు హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతీ ఒక్క కార్యకర్తను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి,అందరిలో ఒకడిగా ఉంటూ, అందరి కోసం తాను అన్నట్లు నిరంతరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను సమన్వయ పరచే వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పూసల వీధిలో అతని చేతుల మీదుగా కేక్ కట్ చేయించి,దుశ్శాలువాతో తెలుగు తమ్ముళ్ళు ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు.అలాగే ఎన్నికల ప్రచారంలో ప్రకటించినట్లుగానే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,బీమాల భాస్కర్ ముదిరాజ్, డి.వి.నారాయణ,వజ్రం కిషోర్,చిల్లకూరు మణి,కోట చంద్రశేఖర్,హరి,ముని రెడ్డి,షేక్ మహబూబ్ బాషా,సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్,పూల శేఖర్,షేక్ ఖాదర్, చందు,గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి, సయ్యద్ ఆదిల్,ప్రభాకర్,సులేమాన్, పోలూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ‘సమాచార’ చట్టానికి తూట్లు.. !!

**నాయుడుపేట రెవెన్యూలో ‘సమాచార’ దహనం!**
**–చట్టం అమల్లో ఆర్టిఐ చట్టానికి ‘నాయుడుపేట’లో నూరేళ్లు!చట్టం చెప్పినా.. కోర్టులు మొత్తుకున్నా**
**ఎమ్మార్వోలో లేని చలనం – బాధితుల దరఖాస్తులు బుట్టదాఖలేనా?**
**ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట**
**సమాచార హక్కు ‘గొంతు’ నొక్కుతున్న రెవెన్యూ యంత్రాంగం!**
**10–1 లో రౌండప్ చేశారు.. కానీ ‘మ్యుటేషన్ ఫైల్’ లేదంటున్నారు – అధికారుల సమాధానాల వెనుక భారీ మతలబు!**
**రెవెన్యూ రికార్డులపై ఆర్టిఐ సర్జరీ.. అధికారులు బేజారు!**
**అక్రమ మార్పుల చిట్టా బయటపడుతుందనే భయంతోనే రికార్డుల దాగుడుమూతలు – కలెక్టర్ స్పందించే వరకు బాధితుడి పోరాటం.**
**బాధితుల గోడు పట్టని రెవెన్యూ యంత్రాంగం –ఆర్టిఐ ని అటకెక్కించిన తీరుపై ఆగ్రహం**
**అడిగితే లేవు ఇవ్వము ఆడకపోతే మాయం రికార్డుల కుంభకోణాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఎమ్మార్వో రాజేంద్ర డ్రామాలు**



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

ప్రజాస్వామ్యంలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ ) నాయుడుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో అపహాస్య పాలవుతోంది. భూ రికార్డుల అక్రమాలను ప్రశ్నిస్తారనే భయంతోనో, లేదా తాము చేసిన తప్పులు బయటపడతాయనే నెపంతోనో.. బాధితులు అడిగిన సమాచారాన్ని ఇవ్వకుండా ఎమ్మార్వో కాలయాపన చేస్తున్నారు. అడిగిన ప్రతి దానికి ‘రికార్డులు లేవు’, ‘ఫైళ్లు దొరకడం లేదు’ అనే మూస సమాధానంతో బాధితుల నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. అవినీతికి రికార్డులే సాక్ష్యం.. అందుకే దాస్తున్నారా? బిరదవాడ కు చెందిన ఒక బాధితుడు తన తాత అసైన్డ్ భూమికి సంబంధించి మ్యుటేషన్ నకలు, అసైన్మెంట్ కమిటీ కాపీ డి ఫామ్ పట్టా 10(1)కాఫీ రిజంప్షన్"కాఫీ కావాలని దరఖాస్తు చేసుకున్నారు. అయితే, సదరు భూమిని భూస్వాములు ఆక్రమించడంలో అధికారుల హస్తం ఉండటంతో, ఆ రికార్డులను కావాలనే దాస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టాదారుకు నోటీసు ఇవ్వకుండా రికార్డులు ఎలా మార్చారు? ఆ మార్పుకు సంబంధించిన ఫైల్ ఎందుకు లేదు? అనే ప్రశ్నలకు ఎమ్మార్వో కార్యాలయం వద్ద సమాధానం లేదు.

**చట్టాన్ని చాపచుట్టేసిన అధికారులు!:** సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి. కానీ, నెలలు గడుస్తున్నా సమాధానం ఇవ్వకపోగా, సమాచారం అడిగిన వారిని ఇబ్బందులకు గురిచేయడం నాయుడుపేటలో పరిపాటిగా మారింది. రికార్డులు లేవని లిఖితపూర్వకంగా రాసివ్వడం ద్వారా.. భవిష్యత్తులో ఆ భూమిపై బాధితులు కోర్టుకు వెళ్లకుండా అడ్డుకోవాలనేది అధికారుల కుట్రగా కనిపిస్తోంది.

**కలెక్టర్ స్పందించాలి:** నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల మాయాజాలంపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలి. ముఖ్యంగా అసైన్డ్ భూముల రికార్డులు ఎందుకు కనబడకుండా పోతున్నాయి? కావాలనే తగులబెట్టారా లేక భూస్వాముల ఇళ్లలో దాచారా? అనే కోణంలో విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. సమాచార చట్టాన్ని గౌరవించని ఎమ్మార్వో పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అన్న కాంటీన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి: కమిషనర్ ఎన్.మౌర్య..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:(తిరుపతి)

అన్న కాంటీన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్విమ్స్ కూడలి వద్ద గల అన్న క్యాంటీన్ ను కమిషనర్ పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత తో పాటు పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను, వంట పాత్రలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆహార పదార్థాలు వృధా చేయకుండా, తగినంత అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.



## శ్రీపాద సేవకులకు ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది వారిచే బట్టలు వితరణ

### శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి బ్రహ్మోత్సవాల్లో శ్రీపాద సేవకులకు ఎస్బిఐ బ్యాంక్ వారు సుమారు రు. 2,00,000/- విలువగల 200 పంచలు. టీషర్టులను విరాళంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట్ సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదుగా శ్రీవారి సేవకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ వో బాపిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణ రెడ్డి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ స్వామి, ఏజీఎం శ్రీనివాసులు రెడ్డి, ఎస్బిఐ మైన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఫణి కుమార్ దేవస్థానం సిబ్బంది అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

గురువారం 12 ఫిబ్రవరి 2025

# వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు డ్రోన్ సేవలను పెంచాలి....

## బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పై నివేదికను వెంటనే సిద్ధం చేయాలి....

### .....వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాభూమి అన్నమయ్య

వ్యవసాయాన్ని లాభా సాటిగా చేసేందుకు డ్రోన్ సేవలను పెంచాలని, పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పై నివేదికను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ , జిల్లా ఉద్యాన శాఖ , సిరి కల్చర్, ఏపీఎమ్ఐపి, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి.ఆర్.డి.ఏ, మార్క్‌ఫెడ్ డిఎం, ప్రైమరీ సెక్టార్ల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన మండలాల్లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే వంద శాతం పంట నమోదు పూర్తయిన ఆర్ఎస్‌కేల ఇంచార్జ్‌లను, పెండింగ్ ఉన్న ఆర్ఎస్‌కేలకు డిప్యూట్ చేసి, ఫిబ్రవరి 20వ తేదీలోపు పంట నమోదు కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.పీఎం--కిసాన్ పథకం అమలుపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించకపోతే, మార్చి నెలలో జమ కావాల్సిన పీఎం--కిసాన్ నిధులు జమ కావని, కాబట్టి సంబంధిత రైతులను వెంటనే గుర్తించి, వారికి తక్షణమే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 1,000 మెట్రిక్ టన్నుల యూరియా రాబోయే పది రోజుల్లో జిల్లాకు చేరనుందని, అవసరమైన దానికన్నా ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్కు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. డ్రోన్ వినియోగ సేవలపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అందుబాటులో ఉన్న డ్రోన్ సేవలను రైతులు వినియోగించుకొని, తమ పొలాల్లో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో మందుల పిచికారీ చేసుకోవచ్చని తద్వారా



మందులు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. రైతులు ఈ ఆధునిక సాంకేతిక సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ గారు సూచించారు. ఉద్యానవన పంటల సాగుకు రైతులకు ప్రోత్సహించి,అధిక సాగు చేసే విధంగా అవగాహన కల్పించే చూడాలని ఆర్.ఎస్.కె వారి గా మాస్టర్ షీట్ లో రైతు పేరు, మొబైల్ నెంబర్, సర్వేనెంబర్ తదితర వివరాలను నమోదు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. సిరికల్చర్, మైక్రో ఇరిగేషన్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా పనిచేయాలని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం సంబంధించిన నివేదికలను త్వరితగతిన తయారుచేయాలని, బర్డ్ ఫ్లూతో నష్టపోయిన కోళ్ల ఫారాలకు సప్లై చేసిన ప్రాంతాల నుండి ఎవరూ కొనుగోలు చేయకుండా, అలాగే ఆ రూట్ లోని సంబంధిత చెక్ పోస్టుల నందు సప్లై కాకుండా అలాంటి వాహనాలను అనుమతించకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర సేవలు పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. శివ నారాయణ, ఉద్యాన శాఖ , సిరి కల్చర్,ఏపీఎమ్ఐపి ,పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి ఆర్ డి ఎ మార్క్‌ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ముగిసిన బ్యూటిషన్ వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సు

ప్రజాభూమి,పులివెందుల



మహిళా విద్యార్థులను వృత్తి విద్యలలో నైపుణ్య ము సాధించుకోవడానికి మహిళా సాధికారత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వృత్తి నైపుణ్య కోర్సు బుధవారం ఘనంగా ముగిశాయి. దాదాపు 15 రోజుల కాలం పాటు స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా విద్యార్థులకు వివిధ అలంకార పద్ధతులు వాటి నైపుణ్యతకు సంబంధించి ఆక్సిస్ పాయింట్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సమకూర్చినటువంటి కోర్సు ముగిసిందని రిసోర్స్ పర్సన్ ప్రసన్న,కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాధిక తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంజూరైన పీఎం ఉష లో భాగంగా మా కళాశాలకు ఈ కార్యక్రమం ఇవ్వడం జరిగిందని అందులకు వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 100 మంది మహిళా విద్యార్థులు క్రమ పద్ధతిలో బ్యూటిషన్ కు సంబంధించి వివిధ అలంకరణ పద్ధతులు కురుల అలంకరణ, గోర్ల సంరక్షణ ,అలంకరణ కిట్టు ,మొదలగు వాటిపట్ల తగిన శిక్షణ పొందారని అది భవిష్యత్తులో విద్యార్థులకు స్వతహాగా, ఆర్థికంగా నిలదొక్కుకో వడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి బాల నారాయణ మాట్లాడుతూ ఇప్పటి నాగరికత ప్రపంచంలో డిగ్రీ తో పాటు అనేక అనుబంధ కోర్సులలో నైపుణ్యత పొంది మన భవిష్యత్తుకు కావలసిన ఆర్థిక వనరులను మనం సొంతంగా సమకూర్చుకోవచ్చు అని తెలియజేశారు .వేంపల్లి కళాశాల పీఎం ఉష అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాజా రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలతో పాటు ప్రభుత్వ ఆదేశానుసారం ఇతర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా ఈ వృత్తి నైపుణ్య కోర్సులను నేర్పించడం జరిగిందని తెలియజేశారు. అలాగే యాక్సిస్ పాయింట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ హరికృష్ణం రాజు మాట్లాడుతూ మా కన్సల్టెన్సీ ద్వారా విద్యార్థులకు వివిధ కోర్సులను పీఎం ఉషా స్కీం కింద వివిధ కళాశాలల విద్యార్థు లకు శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యం కనబరిచిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ సర్టిఫికెట్స్ అందజే శారు. ఈ కార్యక్రమంలో భాగంగా జువాలజీ విభాగ అధిపతి డాక్టర్ శ్రీనిత,తెలుగు విభాగ అధిపతి కే.విజయలక్ష్మి, డాక్టర్ రమీజా ,వాణి ,ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు సహకరించండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం గురువారం జరిగే దేశవ్యాప్త సమితి అందరూ సహకరించాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ, దేశవ్యాప్త సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్మికులు సంఘం పెట్టకుండా తమ హక్కులను కాకుండా, సమ్మె, ధర్నాలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్పు చేయడం తగదన్నారు. అధికార పార్టీలు ఉన్న 29 చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని, రైతులకు గిట్టుబాటు ధరలు లేక, రైతులు పంట ఎందుకు పెట్టాలనే విధంగా చట్టాలు వస్తూ ఉన్నాయని పేర్కొన్నారు. కూలీలకు ఉపాధి కల్పించే నిమిత్తం గత 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి రావడం జరిగిందని, అయితే కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి కూడా తూట్లు పొడిచే విధంగా సవరణలు చేయడం సమంజసం కాదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు తొలగించి జి రామ్ జి పేరుతో స్కీం తీసుకురావడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. ఈ స్కీంకు 2026 -27 కు సంబంధించిన బడ్జెట్ కేంద్రం నుంచి 60 శాతం, రాష్ట్రం 40% వెచ్చించాలని పేర్కొనడం రాష్ట్రాలపై మరింత భారం మోపడమేనన్నారు. ఈ చట్టానికి నిధులు లేక, కూలీలకు ఉన్న వేతనాలు ఇవ్వకుండా ఉదయం సాయంత్రం రెండు పూటలా పనిచేస్తూ కూలీలను ఈ ఉపాధి హామీ చట్టానికి దూరం చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. దళితుల చట్టాలను తొలగిస్తూ రిజర్వేషన్లు తీసివేయడానికి పూనుకున్నారని ఆరోపించారు. దళితులకు సంక్షేమ పథకాలు లేవని, ప్రచారాలకు పరిమితమైన ఎస్సీ కార్పొరేషన్ నిధులు తప్పా దళితుల కాలనీలు అభివృద్ధి నోచుకోకపోవడం లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా ఉందని, ఈ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే యోచనలో ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర చర్యలు నిరసిస్తూ నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో వ్యవసాయ కూలీలు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, సరస్వతి, రాయుడు, మంజు, శశికళ, చంద్రమ్మ, సునీత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం

### -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోలీసులు, న్యాయవాదులు అందరూ సమన్వయంతో వ్యవహరించి జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేద్దామని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యతో కలిసి మార్చి 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై పోలీసులు, వివిధ న్యాయస్థానాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో రాజీ అయ్యేందుకు సిద్ధంగా ఉన్న కేసులు ఎన్ని ఉన్నాయి, మార్చి 14వ తేదీ నాటికి ఎన్ని కేసులు పూర్తి చేయవచ్చు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్దేశించిన సివిల్, భరణం, రోడ్డు ప్రమాదాలు, బ్యాంకులు, మున్సిపాలిటీ, బిఎస్ఎన్ఎల్ తదితర శాఖలకు సంబంధించి రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కేసులను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రధానంగా సివిల్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సాధ్యమైనంత మేర అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం అయ్యేందుకు అందరూ సహకరించాలని న్యాయాధికారులు సూచించారు. ఈ సమావేశంలో ఏపీపీలు గోపాలకృష్ణ, నగేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, అబ్దుల్ కరీం, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ సింహారెడ్డి, ఆంజనేయులు, అశోక్ లతోపాటు ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో స్నేహితుడిని హతమార్చి బావిలో దహనం

### -నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం మత్తులో తనను, తన తల్లి పేరుతో దూషించాడనే కోపంతో ఓ యువకుడు తన స్నేహితుడిని దారుణంగా హత్య చేసి, శవాన్ని బావిలో పడవేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హిందూపురం టూ టౌన్ సీఐ జి. అబ్దుల్ కరీం తెలిపారు. ఇందుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాల ప్రకారం... న్యూ హస్నాబాద్‌కు చెందిన షేక్ సుహేబ్ (28) ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ హతుడిగా గుర్తించారు. ఈ కేసులో కల్లూరు మహమ్మద్ ముల్లా ఖాన్ (20) హస్నాబాద్‌కు చెందిన ప్రధాన ముద్దాయి. మరో మైనర్ బాలుడు (చట్టంతో సంఘర్షణలో ఉన్న బాలుడు) కూడా ఈ ఘటనకు సహకరించినట్లు తెలిపారు. ఈ నెల 2, 3 తేదీల మధ్య అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో నింకంపల్లి వద్ద ఉన్న కైలాసం స్మశానవాటికలో ఈ దారుణం చోటుచేసుకుంది. మృతుడు సుహేబ్ మద్యం మత్తులో నిందితుడు, అతని తల్లి పేరుతో దూషించాడని, దీనికి ఆగ్రహించిన ముద్దాయి అతన్ని స్మశానవాటికలోని సత్రం వద్దకు తీసుకెళ్లినట్లు తెలిపారు. అక్కడ మద్యం మత్తులో ఉన్న సుహేబ్‌పై మోటార్ సైకిల్‌లో ఉంచిన కత్తితో మెడపై బలంగా పొడిచి అనంతరం గొంతు కోసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హత్య అనంతరం మృతదేహాన్ని పాత బట్టల్లో చుట్టి ఇద్దరూ కలిసి సమీపంలోని పాడుబడిన బావిలో పడవేశారు. అనంతరం పట్టణానికి వచ్చి పెట్రోల్ కొనుగోలు చేసి బావిలో పెట్రోల్ పోసి దహనం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆధారాలు చెరిపివేయాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు.ఈ కేసును డీఎస్పీ కె.వి. మహేష్ పర్యవేక్షణలో చేసినట్లు సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. ఈ మేరకు ప్రధాన నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన కత్తి, ద్విచక్రవాహనం, ముద్దాయి ధరించిన బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడికి కోర్టుల హాజరపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు సిఐ అబ్దుల్ కరీం వివరించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే కఠిన చర్యలు -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పురపాలక సంఘ వ్యాప్తంగా అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలంతో పాటు పట్టణ వ్యాప్తంగా అనుమతులు లేకుండా వెలసిన లేఔట్లపై పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పందించి, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి అబ్దుల్ సత్తార్ అనాధికార లేఔట్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం అధికారుల బృందం పురపాలక సంఘ పరిధిలో సర్వే నంబర్ 7-3ఏ, 8, 372 లో వెలసిన అక్రమ లేఔట్లను జెసిబిల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పురపాలక సంఘ వ్యాప్తంగా లేఔట్లు వేయాలంటే తప్పనిసరిగా పురపాలక సంఘం, అహుడా అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ప్లాట్లు విభజించి విక్రయించరాదన్నారు. తప్పనిసరిగా వారి భూముల్లో లేఅవుట్లు వేయాలి అని ముందుకు వస్తే తప్పనిసరిగా వారి వ్యవసాయ భూమిని కన్వర్షన్ సర్టిఫికెట్ తీసుకొని లేఔట్ అప్రూవల్ కోసం పురపాలక సంఘంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేఔట్ వేసే సమయంలో తప్పనిసరిగా 40 అడుగుల రహదారితో పాటు స్థలంలో పది శాతం ప్రజా ప్రయోజనాల కోసం వదలాల్సి ఉందన్నారు. ప్రజలు సైతం అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లను కొనుగోలు చేయరాదని సూచించారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే గృహ నిర్మాణాల కోసం పురపాలక సంఘం నుంచి ఎటువంటి ఇటువంటి అనుమతులు మంజూరు చేయమన్నారు.

# దేశ సేవలో దీనదయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైనది

### భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల. శశిభూషణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

దేశసేవలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైనది అని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. భారతీ య జనతా పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీనదయా ల్ ఉపాధ్యాయ వర్ధంతి ని పురస్కరించుకుని స్థానిక బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా బుధవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శశి భూషణ్ రెడ్డి మాట్లా డుతూ ఏకాత్మ మానవతా వాదం ,అంత్యోదయ ను బీజేపీ పార్టీ కి అందించిన మహనీయుడు మానవ తా వాది ,తత్వవేత్త,జ్ఞాని దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. అంత్యోదయ అంటే సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి కి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. అంత్యోదయను స్ఫూర్తిగా తీసుకుని నాటి ప్రధాని వాజ పాయి,నేటి ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా భారత్ ను నిలిపెందుకు మోడీ ఎనలేని కృషి చేస్తున్నారని అయినా ప్రతి పక్షాలు బురద చల్లే కార్యక్రమం వదల్లేదని, ఎంత బురద చల్లితే అంత బాగా కమలం వికసిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు వై .నవీన్ , జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి , కోడి మూర్తి శ్రీరాములు , తిరుపాల్ రెడ్డి , వాజ్పేయి , కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీ ఉపేంద్ర రెడ్డి,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ , ఓబిసి మోర్చా జిల్లా సెక్రెటరీ విష్ణు యాదవ్, పాల్గొన్నారు.

# తక్కువ సిబ్బంది.. ఎక్కువ పనిభారం.. సేవల్లో జాప్యం

ప్రజా భూమి తొండూరు:



తొండూరు రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు సేవలు ఆలస్యమవుతున్నాయి. రోజూ సర్టిఫికెట్లు, భూ సమస్యలు, పింఛన్, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఈకేవైసీ, మీ-సేవ పనుల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నా అవసరమైన సిబ్బంది లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్కువ మంది సిబ్బందిపై పనిభారం పెరిగి, సేవలు సకాలంలో అందించడం కష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. కార్యాలయంలో సిబ్బంది సంఖ్య పెంచి ప్రజలకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# లేపాక్షి ఉత్సవాలను విజయవంతం చేయండి

### -ఆహ్వానాలు అందజేసిన చైర్మన్ రమానందన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గాలయంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ కోరారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని వివిధ ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే కార్యాలయంలో వ్యక్తిగత కార్యదర్శులకు ఆహ్వాన పత్రికలను రమానందన్ తోపాటు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, అర్చకులు శ్రీనివాస్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఏటా తరహాలోని ఈ ఏడాది కూడా మహాశివరాత్రిని పురస్కరించుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. లేపాక్షి దుర్గ వీరభద్రాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి ఆహ్వాన పత్రికతో పాటు తీర్థ,ప్రసాదాలు అందజేశారు. శివరాత్రి ఉత్సవాలను దిగ్విజయంగా జరపాలని, ఎవరికెలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకొని మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా చూడాలని చైర్మన్ ఎమ్మెల్యే కార్యాలయం రమానందన్ కు సూచించింది.

# నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

### వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

### బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత

### ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజా భూమి, ధర్మవరం



వైసీపీ నాయకులకు నిజాయతీ ఉంటే సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె సహసర సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం తర్వాతా ఎన్టీఏ శాసనసభా పక్ష సమావేశంలో సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేష్ గారితో మహిళా ఎమ్మెల్యేలు కలిసి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం సరైంది కాదన్నారు. తిరుమల లడ్డూ సహా ఏ అంశమైనా సరే వారిలో నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అంశంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..





## ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించండి

### కాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లిబాబు

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

రసాయనిక పరిశ్రమల్లో అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన భద్రత చర్యలపై సిబ్బందికి, చుట్టుపక్కల జనవాసాల లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్ మల్లిబాబు ఆదేశించారు. బుదవారం కాకినాడ రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్. మల్లి బాబు లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని కాకినాడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని కెమికల్ ఫ్యాక్టరీల ప్రతినిధుల నిర్వహించారు. కాకినాడ డివిజన్ లోని వివిధ రసాయనిక కర్మాగారములలో ప్రమాదములు జరగకుండా తీసుకోవలసిన భద్రతా చర్యలు, ప్రమాదములు జరిగినపుడు తీసుకోవలసిన చర్యలపై ఆర్డీవో మల్లి బాబు ఫ్యాక్టరీస్, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు కలిసి చర్చించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ.. గ్యాస్ లీకయినపుడు సంబంధిత సెన్సార్స్ ను ఫ్యాక్టరీ ప్రదేశములో మరియు చుట్టూ ప్రక్కల ఉన్న ప్రజలని అప్రమత్తము చేసే విధముగా అలారం సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రమాదకర పరిశ్రమల్లోను నైట్ మోక్ డ్రిల్స్, ఆఫ్ టైం మోక్ డ్రిల్స్ చేయాలని ఆదేశించారు. అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవలసిన భద్రత చర్యలపై ప్రజలలో విస్తృతంగా అవగాహనా సదస్సులను నిర్వహిం చాలన్నారు. పారిశ్రామిక క్లస్టర్ల ప్రకారము అత్యవసర పరిస్థితులను ప్రణాళిక ప్రకారం చేయాలని ఆదేశించారు.

ఏవైనా ప్రమాదములు జరిగినపుడు రెవిన్యూ అధికారులకు, ఫైర్, పోలీస్, ఫ్యాక్టరీస్ శాఖలకు వెంటనే సమాచారం తెలియచేయాలని ఆర్డీవో మల్లి బాబు పరిశ్రమల యాజమాన్యం ప్రతినిధులకు సూచించారు. కాకినాడ డివిజన్ లోని ప్రతి ఫ్యాక్టరీకి సంబందిం చిన కాంటాక్ట్ నంబర్స్ ను ఒక బుక్లెట్ రూపంలో ముద్రించాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ జె.వి.వి. యస్.నారాయణ, ఇన్స్పెక్టర్ అఫ్ ఫాక్టరీస్ కే. రాంబాబు, జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సెపక్ తక్రా పోటీలను ప్రారంభించిన వీసీ ప్రసన్నశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి రాజనగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సెపక్ తక్రా మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీయట్ కం యూనివర్సిటీ టీమ్ సెలకన్స్ ను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. బుధవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరిగిన సెపక్ తక్రా వీసీ ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎంతో కష్టమైన సెపక్ తక్రా గేమ్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించాలని అన్నారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గోదావరి జిల్లాల్లోని నైపుణ్యం కల క్రీడాకారులకు చక్కని వేదిక గా మారిందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. సెపక్ తక్రా పోటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం అనుబంధ కళాశాల నుండి 30 మంది అబ్బాయిలు 12 మంది అమ్మాయిలు పాల్గొన్నారని చెప్పారు. వీరులో ప్రతిభ కనబరిచిన 8 మంది అబ్బాయిలను, ముగ్గురు అమ్మాయిలను కోచింగ్ క్యాంపుకు ఎంపిక చేస్తారని తెలిపారు.

కోచింగ్ క్యాంప్ లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను మార్చి 11 నుండి 14 వరకు అస్సాం యూనివర్సిటీలో జరిగే టోర్నమెంట్ కు పంపిస్తారని అన్నారు. క్రీడాకారులత చక్కని ప్రతిభ కనబరచాలని, విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంచే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.కె. బాల సత్యనారాయణ, అబ్జర్వర్ డా. ఎం వి ఎస్ ఎస్ మూర్తి, సెలక్షన్ కమిటీ సభ్యులు కె. కనకరాజు, కె.సతీష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు పీడీలు, ఎం.పి.ఇ.డి. విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయండి



### రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు బంద్

### నేడే రాజమండ్రిలో భారీ కార్మిక ప్రదర్శన

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక రైతు సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మె నేడు గురువారం జరగనుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తాటిపాక మధు వెల్లడించారు బుధవారం ఉదయం రాజమండ్రిలో నాలుగు మున్సిపల్ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహిం చారు సమ్మె ఎందుకు చేస్తున్నామో ? అన్ని వర్గాల ప్రజలకి తెలియజేశారు ఈ సందర్భంగా గోడపత్రిక కూడా ఆవిష్కరించారు.

మధు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారని రాష్ట్రంలో వేలాది మంది కార్మికులు చీపురు ముట్టకొండ తమ నిరసనను తెలియజే స్తున్నారని మధు పేర్కొన్నారు. రాజమండ్రిలో గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక కోటిపల్లి బస్టాండ్ నుండి కోటగుమ్మ వరకు కార్మిక మహా ప్రదర్శన జరగనుందని ఈ ప్రదర్శనలో కార్మికులకు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని మధు ప్రకటించారు.

ఈ సమ్మెలో కార్మికులతో పాటు వ్యవసాయ కూలీలు రైతులు కూడా



హాజరవుతారని ఆయన పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఆప్కాస్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని మధు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ అధికార బాడి సభ్యులు కాకి శారద పి పోలమ్మ గూడుపు గిరి గూడుపు గిరి బంగారు గిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

## కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ కి తొలి అడుగు



### - కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని మదీనాపురం గ్రామంలో 2026 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా "కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కి తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డిజిటల్ లావాదేవీల కోసం కేవైసీ తప్పనిసరి అని చెప్పారు. కేవైసీ ఒక బ్యాంకులో చేసినా సరే, 12 అంకెల ఆధార్ ద్వారా ఇతర బ్యాంకుల్లో కూడా ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చని వివరించారు. అలాగే కేవైసీ ద్వారా జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. "చాలా డబ్బులు వస్తాయని, ఖాతా డీటెయిల్స్ చెప్పండి" అనే పేరుతో వచ్చే అపరిచిత వ్యక్తులకు ఖాతా వివరాలు ఇవ్వకూడ దన్నారు. ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి అనీల్, వివోఏ మహబూబ్ ఛాన్, వేంపల్లి సిఫ్ఎల్ కౌన్సిలర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పండిట్ దీన దయాల్ చిత్రపటానికి ఘనంగా నివాళులు

ప్రజాభూమి, సిద్దవటం:

పండిట్ దీన దయాల్ చిత్రపటానికి మండల కేంద్రమైన సిద్ధవటం లో బుధవారం ఘనంగా నివాళులు అర్పించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం మాట్లాడుతూ పండిట్ దీన దయాల్ 58వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకుల ఆదేశాలతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామని దేశభక్తి సామాజిక సేవ మరియు ఎన్నో త్యాగాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన స్ఫూర్తితో ముందుకె ళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత కాకర్ల భాస్కర్ రెడ్డి బీసీ రాష్ట్ర నాయకులు జి సిద్ద య్య పార్ల బాలసు బ్బయ్య, శ్రీధర్, కా శీం, బిజెపి నేతలు పాల్గొన్నారు.





## కాకినాడ పోలీస్ శాఖకు 'సీ పోర్ట్స' భారీ విరాళం

### సి ఎస్ ఆర్ లో భాగంగా రూ. 12 లక్షల విలువైన బొలెరో వాహనం అందజేత

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి, కాకినాడ

కాకినాడ జిల్లా పోలీస్ యంత్రాంగానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ అండగా నిలిచింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 12 లక్షల రూపాయల విలువైన మహీంద్ర బొలెరో నియో ఎన్10 వాహనాన్ని పోలీస్ శాఖకు బహూకరించింది.అట్టహాసంగా వాహన ప్రారంభోత్సవంకె ఎస్ పి ఎల్ ప్రతినిధులు అందజేసిన వాహన తాళాలను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ స్వీకరించారు. అనంతరం ఆయన ఇతర పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో కే ఎస్ పి ఎల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కొత్త వాహనం పోలీస్ శాఖ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసేందుకు, క్షేత్రస్థాయిలో గస్తీని బలోపేతం చేసేందుకు ఎంతగానో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివా సరావు, కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్ ఐపీఎస్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కె ఎస్ పి ఎల్ సంస్థ తరఫున సిఎండి కె.వి. రావు, సి ఓ ఎం. మురళీధర్, వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ జోకబ్ సత్యరాజ్, సి ఎఫ్ ఓ డి. సత్య రాజేష్, మేనేజ్మెంట్ ప్రతినిధి కె. శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రూ.25 లక్షలతో నూతన రహదారికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో 32వ వార్డు అహమ్మద్ నగర్ లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించే నూతన రహదారికి బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా విడుదల చేయించిన రూ.92.50 కోట్ల నిధులతో ఈ రహదారిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రహదారి లేక పాదాచారులకు, వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ముఖ్యంగా వర్షాలు పడిన సమయంలో రహదారి మొత్తం బురదమయం అయ్యేదన్నారు. అవుతుందని, ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో త్వరలోనే నూతన రహదారి, మురికి కాలువలు తదితర పనుల నిర్మాణం చేపట్టి హిందూపురం అభివృద్ధి పురంగా మారుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ రేష్మ భాను, రాఘవేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టిడిపి నాయకులు అమర్నాథ్, సాదిక్, వెంకటేష్, టింబర్ రాజు, కిరోసిన్ బాబు, అబ్బు, షబ్బీర్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, మున్సిపల్ డి.ఈ.ఈ. లోకేష్, ఏ.ఈ. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

### - బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ

ప్రజాభూమి, వేంపల్లె

భారతీయ జనసంఘ్ నాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో "సమర్పణ్ దివస్" కార్యక్రమం నిర్వహించి స్థానిక బీజేపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ మాట్లాడుతూ, "ఏకాత్మతా మానవతావాదం" భావన సృష్టికర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టి పని చేశారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ విధానానుసారంగా కేంద్ర పథకాలు అట్టడుగున ఉన్న ప్రజలకు అందేలా చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అంజన్ కుమార్, శంకర్ రెడ్డి, డీటీడీసీ శ్రీను, మహేష్, ప్రసాద్ రెడ్డి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ 58వ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంగా రంగారావు అధ్యక్షతన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 58వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించారు. పేద కుటుంబంలో జన్మించి సాదాసీదా జీవితం గడుపుతూ "ఏకాత్మ మానవ దర్శనం" సిద్ధాంతంతో సమాజ సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె రంగారావు, నరసింగపాలెం సొసైటీ చైర్మన్ పొన్నం వెంకట రామచంద్రరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంగా ధీనరాజు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మృతి చెందిన మల్లి బోయినపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దప్పల నాగేశ్వరరావుకు శ్రద్ధాంజలి ఘటించారు.

# రైతుల సమక్షంలోనే నూతన కమిటీ ఎన్నుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రైతులకు వినియోగపడే పంపింగ్ స్కీమ్ కాల్వను రాజకీయం చేస్తున్నారని, ఏ.పి.ఎస్.ఐ.డి.సి అధికారులు, మరి కొంత మంది టీడీపీ నాయకులు కలిసి దురుద్దేశం తో చేస్తున్న విషయమని వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం నిన్నటి వరకు అధ్యక్ష కార్యదర్శులుగా పని చేసిన కైగాల రాంబాబు, ఆత్కూరు రాంబాబు లు ఆరోపించారు. బుధవారం వేగేశ్వరపురం లో స్కీమ్ రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు కైగాల రాంబాబు మాట్లాడుతూ ఈ.ఈ గురవయ్య గతం నుంచి కాల్వ విషయం లో ఇబ్బంది పెడుతూనే ఉన్నారని అన్నారు. తను తెలుగుదేశం పార్టీకి చెందిన వాడినే కానీ టీడీపీ వర్గాలు నాపై అసత్య ఆరోపణలు చేసారని అన్నారు. 41 జి.ఓ స్టే ను టీడీపీ పెద్దలు చెప్పి నందుకే కోర్టు నుంచి



తొలగించానని, పదవిని తప్పు కోవడానికి సిద్ధమే నని అన్నారు. కానీ ఈ.ఈ. గురవయ్య బల్లిపాడుకు చెందిన నాయకులు కాకర్ల శ్రీను, తదితరులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాలు నుండి అధ్యక్ష పదవి చేసిన తనపై గౌరవం ఉంచకుండా తాళాలు పగులకొట్టడం రికార్డులు మాయం చేయటానికికే అన్నారు. 25 సంవత్సరాలు నుండి రికార్డులన్ని ఉన్నాయో లేవో తనకు అనుమానం వస్తోందని అన్నారు. కొంతమంది రైతులు మాట్లాడుతూ కాల్వ నీరు సవ్యంగా వచ్చిందంటే రాంబాబు వల్లే నని, రాజకీయం చేసి రైతుల మధ్య వివాదం పెడుతున్నారని అన్నారు. స్కీమ్ కార్యదర్శి అత్కూరి రాంబాబు మాట్లాడుతూ, నోటిస్ ఇచ్చిన రాలేదని అధికారులు చెప్పటాన్ని వ్యతిరేకించారు. కార్యదర్శిగా తనకు కూడా సమాచారం ఇవ్వాలని, ఈ.ఈ. నిబంధనల కు వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ ఈ.ఈ. చెప్పినవన్నీ ఆబద్ధాలని, గుడిలో వెంకన్న ముందు తేల్చుకుందాం అన్నారు. కొత్త కమిటీ వేయాలంటే, బహిరంగంగా రైతుల తో సమావేశం పెట్టి రాజకీయ ప్రమేయం లేకుండా కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మద్దుకురి సతీష్, వల్లభని సుబ్బారావు, తైలం పోసారవు, మాటిరెడ్డి నాగయ్య, మద్దుకురి ప్రసాద్, వల్లభని శ్రీధర్, మీసాల అబ్బులు తదితరులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్

# పాలకొల్లు యూనిట్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న జాతీయ సార్వత్రిక సమ్మె జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే.అలాగే అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఈ సమ్మెకు మద్దతు ప్రకటించి, అనుబంధ సంఘాలన్నీ సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చిన పిదప ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ ద్వారా సంఘీభావం తెలుపుతున్నట్లు అధ్యక్షులు గుడాల హరిబాబు. కార్యదర్శి గుబ్బల ప్రసాద్ తెలిపారు.

డిమాండ్లు : నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, పిఫడా చట్టం రద్దు, పెండింగ్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు, పీఎస్యూలు ఒ సొసైటీలకు 62 ఏళ్ల పదవీ విరమణ సీపీయ స్ ఉద్యోగుల కోసం మెమో–57 అమలు చేయాలి అని హరి బాబు పెర్కోన్నారు.

# సి.రాయవరంలో ప్రభుత్వ బడిలో విద్యార్థులు చేర్పిద్దాం

**మన ఊరి బడిని కాపాడుకుందాం**

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

మారుమూల గ్రామాల్లో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఉపాధ్యాయుల తో వినూత్న సర్వేని ప్రారంభించింది . ఈ దశలోనే ఏలేశ్వరం మండలం సి. రాయవరం గ్రామములో ఉన్నా ప్రాథమిక పాఠశాలను ఇటీవల ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి తో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి) ఆధ్వర్యంలో ఈ పాఠశాలను అప్ గ్రేడ్ చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా మార్చడమైనది. ఈ నేపథ్యంలో ఈ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి వినూత్న సర్వేను ప్రారంభించారు. ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామానికి చెందిన ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. లాజరస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తూమురోతూ శ్రీనివాస్ రావు కే.వరలక్ష్మి ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం మన ఊరి బడిని కాపాడుకుంద్దాం అనే నినాదంతో తల్లిదండ్రులకు మన ఊరి యొక్క బడిని ఏ విధంగా కాపాడుకోవాలో బిడ్డలను ఏ విధంగా విద్యాభ్యాసం చేయిస్తే వారి జీవనశ్రేణిలో సరికొత్త మార్పులు వస్తాయో వారికి వివరించడం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం సరికొత్త విధానంలో మన ఊరి బడిన కాపాడుకుందాం అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఉపాధ్యాయులు సర్వే చేసి తమ పిల్లలు ఏ వయసు వారు ఏ పాఠశాలలో చదువుతున్నారు ఎంత



చదువుతున్నారు వారి విద్యాభ్యాసం ఏవిధంగా ఉంది వారికి ఏ ర్యాంకులు వస్తున్నాయి తదితర అంశాలను గ్రామాలలో ఉపాధ్యాయులు ఎంతో చక్కని ఓర్పుతూ నేర్పుతో విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు తమ బిడ్డను పంపేందుకు కృషి చేయడం అభినందించెదగా పరిణామమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ విధంగా వచ్చే 2026- 27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో వేసి తద్వారా ఎటువంటి ఇబ్బందులు లేని విద్యాభ్యాసం చేసేందుకు ఎటువంటి ఆర్థిక స్తోమత లేకపోయినా తమ బిడ్డల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో పాటు విద్యాభ్యాసంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన వరవడితో పాఠాలను సులభరీతిలో అర్థమయ్యే విధంగా బోధించడం తద్వారా ప్రతి పాఠశాల ప్రతి గ్రామంలోని విద్యార్థులు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురాడమే ముఖ్య ఉద్దేశం గా ఉపాధ్యాయుల కృషి చేయడం చెప్పుకోదగ్గ పరిణామం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. వారి ఆశయం నెరవేరాలని అందరం కోరుకుందాం.

# వసతి గృహాలలో మెనూ తప్పనిసరిగా పాటించాల్సిందే

- భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్
- మెనూ పాటించని ఏజెన్సీ లపై చర్యలు
- మెనూ పాటించని ఇటికలకోట గిరిజన ఆశ్రమ పాఠశాల వంట ఏజెన్సీ కి షోకాజ్ నోటీసు
- ఇటికలకోట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని, మెనూ పాటించని ఏజెన్సీ లపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పోలవరం మండలం ఇటికలకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుల విద్యా బోధన, మెనూ ని, పాఠశాల



పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించని ఏజెన్సీ పనివారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షోకాజ్ నోటీసు జారీ చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ప్రతీరోజు అందించాల్సిన ఆహారంతో కూడిన మెనూ ని నిర్దేశించిందని, ప్రతీ పాఠశాల, వసతి గృహాలలోనూ నిర్దేశించిన మెనూ కి తగ్గకుండా ఆహారం అందించాల్సి ఉంటున్నదన్నారు. వసతి గృహంలో వండిన ఆహారాన్ని కలెక్టర్ స్వయంగా రుచి చూసారు. ఇటికలకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సరైన ఆహారం అందించలేదని గుర్తించానన్నారు. ఇది సహించరానిదన్నారు. సంబంధిత వంట ఏజెన్సీ కి షోకాజ్ నోటీస్ అందించాలని, ప్రతీ రోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..లేదా అని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల లోని 3,4,5,10 వ తరగతులు క్లాసు రూమ్ లకు వెళ్ళి వారు అభ్యసించే పాఠాలు అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. విద్యార్థులతో మమేకమయ్యారు.. ఈ సందర్భంగా విద్యార్థులను పెద్దయ్యాక ఏమి అవుతారని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది ఐపిఎస్, సాఫ్ట్వేరు, డాక్టరు, పోలీసు, టీచర్లు అని చెప్పగా, నోవాపు రెడ్డి అనే విద్యార్థి నేను జిల్లా కలెక్టర్ అవుతానని చెప్పగానే, కలెక్టర్ నవ్వుతూ కష్టపడి సాధించాలని చెప్పారు. హాజరు పట్టీని పరిశీలించి, హాజరు గాని విద్యార్థులు తల్లి,తండ్రులతో జిల్లా కలెక్టరు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఆటస్థలం, ఆర్వో ప్లాంటు, టాయిలెట్స్ , తదితర వాటిని పరిశీలించారు.ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ డిడి పి.జగన్నాథ రావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ జనార్ధన రావు, తహశీల్దారు బి.సాయిరాజు, యంపిడివో సి. హెచ్.శ్రీనివాసు బాబు, డిప్యూటీ యంపిడివో యల్.రవి కుమార్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రిన్సిపాల్ సోయం రామారావు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి శ్రేణులు సాంప్రదాయ దుస్తులుతో


# దీన దయాళ్ కు ఘన నివాళులు




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి, ప్రధాని మోదీ మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావుల ఆధ్వర్యంలో సమర్పణ దివస్ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకు భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం సాంప్రదాయ దుస్తులు ధరించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ నాయకుడిగా,రాజకీయ తత్వవేత్తగా,ఏకాత్మ మానవతావాదం సిద్ధాంత ప్రతిపాదకుడిగా పండిట్ ఉపాధ్యాయ చేసిన సేవలు చిరస్మరణీయమని,సమాజ సమగ్ర అభివృద్ధి, ఆత్మనిర్భరత,సమతుల్య మానవ వికాసం వంటి విలువలను ప్రతిపాదించిన పండిట్ ఉపాధ్యాయ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చ అధ్యక్షుడు గానాల కళ్యాణ్, మండల యువమోర్చ అధ్యక్షుడు తోలేటి సూర్య,మండల బిజెపి మహిళా అధ్యక్షురాలు,శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ పాలక వర్గ సభ్యురాలు వాసంశెట్టి రాజేశ్వరి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణులు ఆద్వర్యంలో రామచంద్రపురంలో దీనదయాళ్ వర్ధంతి.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో బిజెపి శ్రేణులు సాంప్రదాయ దుస్తులుతో దీన దయాల్ ఉపాధ్యాయ 58 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆదేశాల మేరకు రామచంద్రపురం పట్టణంలో కేశవ రాఘవేంద్రరావు ఇంటి వద్ద పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో ఈ సమర్పణ దివస్ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణంలో ఉన్న కార్యకర్తలు, పదాధికారులు దీనదయాల్ ఉపాధ్యాయుని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో దీనదయాల్ జీవిత చరిత్ర అంత్యోదయ ఏకవతా మానవతా గురించి చర్చించుకొని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు , జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు , సీనియర్ నాయకులు కుప్పల సూర్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాధవభట్లకృష్ణమూర్తి, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు రాయుడు మణికంఠ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పులిగడ్డ సురేష్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ నారాయణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## శోభనాచల గట్టుపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని శోభనాచల గట్టుపై ఉన్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ఉదయం 9 గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా నూతన పంచలోహ శివపార్వతుల విగ్రహాలకు సంప్రోక్షణ, పంచామృత ఫలాభిషేకాలు, స్నపన, విశేష అలంకరణ, అర్చనలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విగ్రహ దాతలు గణేష్ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొం టారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాస్ మూర్తి విజ్ఞప్తి చేశారు.

### పారిశుధ్య పనులు ముమ్మరం

## డ్రైన్ల శుభ్రత, పన్నుల వసూళ్ల వేగవంతానికి డిప్యూటీ ఎంపీడీఓ ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సాగర్ల బజార్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్బాబు పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మికి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అన్ని డ్రైన్లను పూర్తిగా శుభ్రం చేసి, చెత్త తొలగింపు పనులను నిరంతరం చేపట్టడంతో పాటు ఇంటి పన్నులు తదితర పన్నుల వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి సమక్షంలో సాగర్ల బజార్లో చెత్త తొలగింపు, డ్రైన్ల మట్టి తొలగింపు (డీసిల్టింగ్) పనులను పర్యవేక్షించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామాభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్బాబు తెలిపారు.

# వైసీపీ చేసిన తప్పులవల్లే పెట్రోల్ బంకు మూత పడింది

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన తప్పుదాలవల్ల పెట్రోల్ బంక్ నష్టాల బారిన పడటంతో కొంతకాలం మూసివేయడం జరిగిందని టిడిపి యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కన్స్యూమర్ విధానంలో పెట్రోల్ బంక్ ప్రారంభించటం వల్ల ఇన్వాయిస్ రేట్ కన్న ఎక్కువగా పెట్రోల్ డిజిల్ కొనటం వల్ల వర్కర్సకి వేతనాలు కూడా చెల్లించలేని పరిస్థితి లో సొసైటీ నష్టల్లోకి వెళ్ళటం జరిగింది.అంతేకాదు సరైన నాణ్యత ప్రమాణాలతో బంక్ అండర్ గ్రౌండ్ ట్యాంక్ లను నిర్మించకపోవటంతో పెట్రోల్, డిజిల్ లో వాటర్ కలవటం కస్టమర్ లు అదే విధంగా రైతులు సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురైన సంఘటనలు కూడా జరిగాయి.మళ్ళీ అండర్ గ్రౌండ్ ట్యాంకులను పటిష్టంగా నిర్మాణం చేసి, కన్స్యూమర్ విధానం నుండి



రిటైల్ విధానంలోకి బంక్ మార్చటానికి, వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దాటానికి కొంత సమయం పట్టింది. సొసైటీ ని లాభాల్లో నడిచాలాని అందరికీ కల్తీలేని పెట్రోల్, డీజిల్ అందించాలనే మంచి లక్ష్యంతో నూతన పాలకవర్గం తో పాటుగా ఎన్డీఏ ప్రభుత్వం భావిస్తుందన్నారు.అంతే కాదు బీసీ కాలనీ లో వైసీపీ హయాంలో కట్టి నిరుపయోగంగా ఉన్న గోడౌన్ కూడా తిరిగి ప్రారంభిస్తాం. కళ్యాణ మండపం లేదా రైతులు పంట స్టోరేజ్ చేసుకునే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామ ప్రజలు, రైతుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజల మేలు కోరుతూ, ప్రజలకి అండగా నిలబడుతూ రాబోయే రోజుల్లో గ్రామాలను, నియోజకవర్గన్ని కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేసుకుంటామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గణపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణము లోని మార్స్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ అధినేత అడపా దుర్గారావు తల్లి సత్యవతి 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి దయానంద సరస్వతి అనాథ ఆశ్రమానికి 25 కేజీలు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు ఆశ్రమ ఇంచార్జ్ శేఖర్ కు అందజేయడం జరిగింది. స్థానిక శివాలయం వద్ద పేదలకు భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజు, గోళ్ళ విజయ్ కుమార్, మద్దుల స్వరూప్, గంపా చరణ్ తేజ్, గంపా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



గురువారం 12, ఫిబ్రవరి 2026

## డాక్టర్ తాతారావు మృతి పట్ల మంత్రి దుర్గేష్ సంతాపం



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు ప్రాంత ప్రజల పెన్నిధి, ప్రముఖ వైద్యులు డాక్టర్ తాతారావు మృతి పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. డాక్టర్ తాతారావు కేవలం వైద్యుడిగానే కాకుండా, ఒక గొప్ప మానవతావాదిగా నిడదవోలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన మరణం వైద్య రంగానికి, ముఖ్యంగా నిడదవోలు ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. “అమ్మ హాస్పిటల్” ద్వారా వైద్య సేవలనే కాకుండా, పేదలకు అండగా నిలిచి ఆసుపత్రిని ఒక సేవా మందిరంగా మార్చిన మహోన్నత వ్యక్తి తాతారావు అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వేలాది మందికి ప్రాణదానం చేసిన ఆయనను ప్రజలందరూ ఒక తండ్రిలా, గురువులా భావిస్తారని మంత్రి దుర్గేష్ గుర్తు చేసుకున్నారు. ఆయన క్రమశిక్షణ, సేవా గుణం, చిరునవ్వు రాబోయే తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు.”శారీరకంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మన స్మృతిలో ఉంటాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను” అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## అంగన్వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో ముందంజలో ఉందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు. బుధవారం ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభా రాజా కృషితో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ నిధులు నుంచి పెద్దనాపల్లి గ్రామంలో అసంపూర్ణంగా ఉన్న అంగన్వాడీ భవనం నిర్మాణం చేతిపంపులకు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,సర్పంచ్ బుద్ద సూర్య ప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ ఈశ్వరరావు సత్యవతి గ్రామ టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు పంచాయతీ పాలక వర్గ సభ్యులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పుత్రేవు చందుని పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ చేయించు కుని విశ్రాంతి తీసుకుంటున్న పుత్రేవు చందు ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ పరామర్శించిన వారిలో ఉప్పలగుప్తం మండల వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్,అమలాపురం పట్టణ వైయస్ ఆర్సీపీ ఉపాధ్యక్షులు పొలమూరి ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రేమ వివాహం తర్వాత కులం అడ్డంకి... యువతి ఆవేదన

### రావులపాలెంలో సంచలనం - పెద్దల పంచాయతీకి చేరిన వ్యవహారం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ప్రేమ పేరుతో వివాహం చేసుకున్న యువకుడు, అనంతరం కులం పేరుతో కాపురానికి నిరాకరించిన ఘటన రావులపాలెం మండలంలో సంచలనం రేపుతోంది. స్థానికంగా పేరు గాంచిన ఒక రెడీమేడ్ దుస్తుల దుకాణంలో పని చేస్తున్న యువతి, అదే దుకాణ యజమాని కుమారుడితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారినట్లు తెలిసింది. అనంతరం ఇద్దరూ కలిసి వెళ్లి గుట్టుగా వివాహం చేసుకుని తిరిగి వచ్చినట్లు సమాచారం. అయితే వివాహం అనంతరం కుటుంబ సభ్యుల ఒత్తిడి కారణంగా యువకుడు కాపురానికి వెనుకడుగు వేస్తూ, కుల భేదాలను కారణంగా చూపుతున్నాడని యువతి ఆరోపిస్తోంది. తనను నమ్మించి వివాహం చేసుకుని ఇప్పుడు నిరాకరించడం వల్ల తన జీవితం సంక్షోభంలో పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానిక పెద్దల పంచాయతీకి చేరినట్లు సమాచారం. పెద్దలు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారో అన్నది ఉత్కంఠ రేపుతోంది. ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ నడుస్తుండగా, బాధిత యువతికి న్యాయం జరగాలని పలువురు కోరుతున్నారు.

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో నూజివీడులో రూ.6 కోట్ల అభివృద్ధి పనులు



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక చొరవతో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాజీవ్ సర్కిల్ వరకు రూ.61 లక్షలతో బీటీ రోడ్డు, చిన్న గాంధీ సెంటర్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు రూ.1.32 కోట్లతో రోడ్డు విస్తరణ చేపట్టారు. అలాగే సెంట్రల్ లైటింగ్‌కు రూ.63 లక్షలు, సీసీ రోడ్లకు రూ.1 కోటి, సీసీ రోడ్లు-డ్రైనేజీ అభివృద్ధికి రూ.1.64 కోట్లు, పార్కు అభివృద్ధికి రూ.40 లక్షలు, స్మశానవాటిక అభివృద్ధికి రూ.40 లక్షలు కేటాయించారు. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభమై శరవేగంగా కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో నూజివీడు పట్టణ మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయని, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

### పోలీసులకు యూనిఫామ్ అందించిన

## జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్డి సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి-కిర్లంపూడి




కిర్లంపూడి పోలీసులకు యూనియన్ ఫామ్ డ్రెస్సులు అందించిన జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్,కృష్ణవరం గ్రామ టీడీపీ నాయకులు బొదిరెడ్డి సుబ్బారావు ప్రజా భద్రత కోసం నిత్యం అంకితభావంతో సేవలందిస్తున్న వారి సేవలను గుర్తించి పోలీసులకు యూనియన్ ఫామ్ డ్రెస్సులు అందజేసినట్లు తెలిపిన బొదిరెడ్డి సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చదరం చంటిబాబు, మండల తెలుగు యువత కార్యదర్శి గండే కాశీ విశ్వనాథ్, జగపతి నగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, సీనియర్ నాయకులు తూము కుమార్, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు, చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్ పోలీసుల సేవలు సమాజానికి ఆదర్శమని,వారి కష్టానికి తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న నాయకులు ఈ సందర్భంగా బొదిరెడ్ల సుబ్బారావును అభినందించిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్

### అన్నవరం ప్రసాదం కౌంటర్ వద్ద జరిగిన

## గొడవకు సంబంధించి పది మందిపై చట్టపరమైన చర్యలు

**అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు**

ప్రజాభూమి ప్రతినిధి-అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో ఉన్న ప్రసాదం కౌంటర్ వద్ద ఈ నెల 8 వ తేదీ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు పదిమంది కుర్రాళ్ళు క్యూ లైన్ లో ప్రసాదం తీసుకునే క్రమంలో ఒక వ్యక్తి తోటి వాదనకు దిగి గొడవపడి పోలీసు వారు వచ్చేలోపు అక్కడి నుంచి పారిపోవడం జరిగింది. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా సర్కులేట్ అవ్వగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు వారిని వెంటనే పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు అన్నవరం పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా వారిని పట్టుకుని వారిపై గొడవ చేసినందుకు దేవస్థానములో ప్రజాశాంతికి భంగం కలిగించినందుకు గాను చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు వారిపై బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆ పదిమంది వ్యక్తులది పెదపూడి మండలం గుండ్రేడు గ్రామం గా గుర్తించి వారిని మేజిస్ట్రేట్ ముందు ఆధారపరిచినట్లు తెలిపారు. ఆ విధంగా కాకినాడ జిల్లా లో ఎవరైనా ఆకతాయిలు ఈ రకంగా గొడవలు చేసిన ఎడల వారిపై కఠిన చర్యలు ఉంటాయని వారు చట్ట పరిధి నుంచి తప్పించుకోలేరని పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి. శ్రీహరి రాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు తెలియపరిచారు



## ఫిబ్రవరి 13న గోపాలపురంలో మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం




కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక రైతు సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మె నేడు గురువారం జరగనుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తాటిపాక మధు వెల్లడించారు. బుధవారం ఉదయం రాజమండ్రిలో నాలుగు మున్సిపల్ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు సమ్మె ఎందుకు చేస్తున్నామో ? అన్ని వర్గాల ప్రజలకి తెలియజేశారు ఈ సందర్భంగా గోడపత్రిక కూడా ఆవిష్కరించారు. మధు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారని రాష్ట్రంలో వేలాది మంది కార్మికులు చీపురు ముట్టకొండ తమ నిరసనను తెలియజేస్తున్నారని మధు పేర్కొన్నారు.

రాజమండ్రిలో గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక కోటిపల్లి బస్టాండ్ నుండి కోటగుమ్మ వరకు కార్మిక మహా ప్రదర్శన జరగనుందని ఈ ప్రదర్శనలో కార్మికులకు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని మధు ప్రకటించారు. ఈ సమ్మెలో కార్మికులతో పాటు వ్యవసాయ కూలీలు రైతులు కూడా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఆప్కస్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని మధు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ అధికార బాడి సభ్యులు కాకి శారద పి పోలమ్మ గూడుపు గిరి గూడుపు గిరి బంగారు గిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అరాచకం రాజ్యమేలుతోంది

- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేయడం దుర్మార్గం
- పవన్ కళ్యాణ్ వి స్క్రిప్ట్ పాలిటిక్స్
- జరుగుతున్న అరాచకాలకు మూలకారణం లోకేష్
- ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం
- అంబటి రాంబాబు పై దాడిని ఖండిస్తున్నాం
- అయనకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది
- వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-గుంటూరు

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో అరాచకం పతాక స్థాయికి చేరిందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎంపీలే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు దాడులకు తెగబడుతున్నాయని మండిపడ్డారు. సౌమ్యుడైన అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేయడంతో పాటు బీసీ నేత మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులతో దాడికి పాల్పడ్డాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఈ తరహా దాడులు మునుపెన్నడూ చూడలేదని... ఈ అరాచకాలకు మంత్రి లోకేషే మూలకారణమని తేల్చి చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం అయితే ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

సౌమ్యుడైన అంబటి రాంబాబు మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆయన ఇంటిపై అత్యంత దారుణంగా దాడి చేశారు. ఆ తర్వాత బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై ఏకంగా పెట్రోలు బాంబులతో దాడి చేశారు. ఇలాంటి దాడులతో కూటమి ప్రభుత్వం ఎక్కడికి పోతుందో అర్థం కావడం లేదు? ఇలాంటి దాడులతో మళ్లీ రాజకీయాలలో మనుగడ సాగించాలన్న ఆలోచన చేస్తుందా? లేదా అన్నది కూడా అర్థం కావడం లేదు. వీరి తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా, విడిపోయిన తర్వాత అయినా మాజీ మంత్రులు, శాసనసభ్యుల ఇళ్లపై దాడి చేసే సంస్కృతి ఎప్పుడూ చూడలేదు. 1978 నుంచి రాజకీయాల్లో నేను కూడా ఏ పార్టీ ఇలాంటి దాడులకు పాల్పడ్డాన్ని చూడలేదు. కాపులకు అండగా ఉంటానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమయ్యాడు? ఆ రోజు అధికారం కోసం అడ్డగోలుగా అబద్దాలు చెప్పిన పవన్ కళ్యాణ్ ... 30వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని చెప్పాడు. ఇవాళ ఒక్క మహిళనైనా మరి వెనక్కి తిరిగి తీసుకొచ్చాడా? అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్నే మర్చిపోయాడు. చంద్రబాబు, లోకేష్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం తప్ప.. పవన్ కళ్యాణ్ కాపులకు చేసిందేమీ లేదు. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలన్నింటికీ మూల కారణం లోకేష్. చంద్రబాబు పవన్ కళ్యాణ్, లోకేష్ లు చేస్తున్న తప్పులకు వత్తాసు పలకడం తప్ప...తన వయస్సుకు తగినట్లు ప్రవర్తించడం లేదు. ఆలాంటి ఆలోచన కూడా చేయడం లేదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , లోకేష్ లకు ఒక్కటే చెబుతున్నాం. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం అయితే మీకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

## పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయకి సమర్పణ దివాస్ నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్



భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కార్యాలయం నందు భారతీయ జనసంఘ్ మహా నేత, గొప్ప తత్వవేత్త , దేశభక్తుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా సమర్పణ దివస్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ దేశానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని, ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులు స్వార్థం లేకుండా దేశ సేవే ధర్మంగా భావించి జీవితాంతం ప్రజల కోసం పనిచేశారు. ఆయన జీవితం మొత్తం దేశం, సమాజం, చివరి వ్యక్తి అభ్యున్నతికే అంకితం అయింది. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ మరణం ఇప్పటికీ మిస్టరీగా ఉన్నది అని 1968 ఫిబ్రవరి 10న ఆయన లక్నో నుండి పట్నా వెళ్లేందుకు సీల్దా ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణం ప్రారంభమై 1968 ఫిబ్రవరి 11 ఉదయం, ముఘల్సరాయి రైల్వే స్టేషన్, ప్రస్తుతం దీనదయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, దగ్గర రైల్వే ట్రాక్ పక్కన ఆయన మృతదేహం కనిపించింది. ఆయన దగ్గర ఉన్న కొన్ని వ్యక్తిగత వస్తువులు కనిపించలేదు శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మరణంగా భావించారు, దేశ సేవలో ఉన్న మహానేతను దేశం కోల్పోయింది. దేశానికి చేసిన సేవలు దీనదయాళ్ ఉపాధ్యాయ రాజకీయ నాయకుడే కాదు, గొప్ప తత్వవేత్త మరియు ఆలోచనాపరుడు. ఆయన “ఏకాత్మ మానవవాదం” అనే సిద్ధాంతాన్ని దేశానికి అందించారు. అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం ప్రతి మనిషి అభివృద్ధి చెందాలి, సమాజంలోని చివరి వ్యక్తి కూడా అభివృద్ధి చెందాలి అన్నదే ఆయన భావన. చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అని అంత్యోదయ విధానాన్ని తీసుకొచ్చారు. స్వదేశీ ఆర్థిక విధానం, గ్రామీణ అభివృద్ధి దేశాభివృద్ధికి మూలం, దేశభక్తి, నైతిక విలువలు, సేవ భావం పెరగాలి ఈ సిద్ధాంతాలే నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాటిస్తూ దేశ అభివృద్ధికి దారి చూపిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు, చాగణం శైలజ, పట్టణ అధ్యక్షులు హరీష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కూనాటి నాగరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, రూరల్ మండలం అధ్యక్షులు భగీర్తి వెంకటేష్, అమర్నాథ్, ఉమా సింగ్, పుణ్యం ఢిల్లీ కుమార్, రాజనాల, తిరుపాల్ నాయుడు, కందాటి సుధాకర్, చందు రాయల్, రవి రాయల్, కృష్ణా రెడ్డి, శివా యాదవ్, శ్రీకర్ నాయుడు, రాజా, హుకుం సింగ్, రాజా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.